# శుభోదయం

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 277, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) శనివారం - 21- డిసెంబర్ - 2024


## తీవ్ర ఎఫెక్ట్ .. దూసుకొస్తున్న అల్పపీడనం..



అమరావ : ఏపీని మరో తుఫాను పలకరించనుంది. బంగాళా ఖాతంలో వరుసగా ఏర్పడుతున్న అల్పపీడనాలు.. ఏపీలోని పలు జిల్లాలపై తీవ్ర ప్రభా వం చూపుతున్నాయి. ఈ క్రమం లోనే మరో అల్ప పీడనం కోస్తా తీరం వైపు దూసు కొస్తు న్నట్లు భారత వాతా వరణ శాఖ ప్రకటిం చింది.

## అక్రమ వలసలతో సమస్య?
# ట్రంప్ దానిని తొలగిస్తున్నారా?



న్యూఢిల్లీ : జనవరి 20న తాను అధ్యక్షుడిగా బాధ్యతలను చేపట్టిన తరువాత అక్రమ వలసలపై అణచివేతలో భాగంగా జన్మహక్కు ద్వారా లభించిన పౌర సత్వాన్ని రద్దు చేయాలనుకుంటున్నట్లు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. అయితే ,అధ్య క్షుడిగా ట్రంప్‌కు ఉన్న అధికారాలు అందుకు అనుమ తిస్తాయా? అన్నది ఆసక్తికరంగా మారింది.

## హైకోర్టులో మోహన్‌బాబుకు చుక్కెదురు..!



హైదరాబాద్ : మోహన్ బాబు ముందస్తు బెయిల్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు తెలంగాణ హైకోర్టు నిరాకరిం చింది. మీడియా ప్రతినిధిపై దాడి కేసులో ముందస్తు బెయిల్ కోసం మోహన్ బాబు దాఖలు చేసిన పిటిషన్‌పై గురువారం హైకోర్టు విచారించింది. సోమవారం వరకు అరెస్టు చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని మిగతా..2లో

### అసెంబ్లీలో ఫార్ములా రేస్‌పై
## చర్చకు బీఆర్ఎస్ పట్టు..



- సభను వాయిదా వేసిన స్పీకర్
- కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసి బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు
- అసెంబ్లీ నడిచే సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారు
- ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో స్పీకర్ చాంబర్‌లో కలిసి విజ్ఞప్తి చేశాం మిగతా..2లో

# క్రిమినల్స్ చేతికి 'ధరణి'.. 'భూ భారతి'

బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదం

కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ. 600 కోట్లు: రేవంత్ రెడ్డి

ఈ-కార్ రేసింగ్ ప్రతినిధులు తనను కలిశారన్న రేవంత్

రూ. 600 కోట్ల డబ్బులు రావాల్సి ఉందని చెప్పాం

తానను జాగ్రత్త పడటం వల్ల రూ. 450 కోట్లు మిగిలాయని వ్యాఖ్య



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీలో పలు అంశాలపై వాడీవేడి చర్చలు జరిగాయి. భూ భారతి బిల్లుపై చర్చలో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంపై విమర్శల దాడి చేశారు. ధరణి అనేక సమస్యలకు కారణమైందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి రైతులను తమ భూములకు దూరం చేసిందని అన్నారు. లోపభూయిష్టంగా ఉన్న ధరణితో రాష్ట్ర ప్రజల సమాచారాన్ని దేశం దాటించారని ఆరోపించారు. ఐఎల్ఎఫ్ఎస్ టెరాసిన్ అనే కంపెనీని ఫిలిప్పీన్స్‌కు చెందిన మరో కంపెనీ కొనుగోలు చేసిందన్నారు. రకరకాల కంపెనీలు ఇందులో వాటాలు తీసుకున్నాయని తెలిపారు. ఒక శాతం వాటా ఉన్న గాదె శ్రీధర్ రాజు కంపెనీకి ధరణి పోర్టల్ నిర్వహణను అప్పగించారన్నారు. శ్రీధర్ రాజు.. కేటీఆర్కు అత్యంత సన్నిహితుడని సీఎం రేవంత్ తెలిపారు. ధరణి పోర్టల్ కేసీఆర్ సర్కారు తెచ్చింది కాదన్నారు సీఎం రేవంత్. 2010లో ఒడిశా కూడా ఇదే ధరణి విధానాన్ని తీసుకొస్తే.. ఒడిశా ప్రభుత్వం తప్పు చేసిందని ఎన్ఐఐసీ, కాగ్ సూచించాయని తెలిపారు. అనుభవం లేని ఐ అండ్ ఎల్ఎఫ్ఎస్ సంస్థకు అప్పగించొద్దని హెచ్చరించిందని సీఎం రేవంత్ తెలిపారు. - క్రిమినల్ కేసులున్న సంస్థలను ఐఎల్ అండ్ ఎల్ఎఫ్ఎస్ మిగతా..2లో

## జేపీసీకి జమిలి బిల్లు..
### లోక్‌సభలో తీర్మానం ఆమోదం



న్యూఢిల్లీ: ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించే అంశంపై రూపొందిన జమిలి బిల్లును పార్లమెంటరీ స్థాయి సంఘానికి పంపాలని తలోక్‌సభ తీర్మానం పాస్ చేసింది. సభను నిరవధికంగా వాయిదా వేయడానికి ముందు రెండు బిల్లులను జేపీసీకి పంపేందుకు తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది. న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అయితే రెండు రోజుల క్రితం జమిలి ఎన్నికల బిల్లుకు లోక్‌సభలో ఆమోదం దక్కిన విషయం తెలిసిందే. అయితే పార్లమెంటరీ స్థాయి సంఘంలో ఉండే సభ్యుల వివరాలను పంపించాలని రాజ్యసభను మంత్రి కోరారు. సంయుక్త పార్లమెంటరీ స్థాయి సంఘం కమిటీలో మొత్తం 39 మంది ఎంపీలు ఉంటారు. దాంట్లో 27 మంది లోక్‌సభ, 12 మంది రాజ్యసభ సభ్యులు ఉండనున్నారు. మాజీ కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకూర్, పీపీ చౌదరీ, ప్రియాంకా గాంధీలు లోక్‌సభ నుంచి ఆ కమిటీలో ఉన్నారు. జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులపై జేపీసీలో చర్చిస్తారు. ఓ బిల్లు కోసం మాత్రం రాజ్యాంగ సవరణ అవసరమని నిపుణులు చెబుతున్నారు.

# కేబినేట్‌లో చంద్రబాబు ఆగ్రహాం..
## అమరావతిలో 24 వేల 276 కోట్లు





- ఏపీ మంత్రివర్గ సమావేశం
- - 21 అంశాలపై కీలక నిర్ణయాలు
- 42,43 సమావేశాల్లో నిర్ణయాలకు ఆమోదముద్ర

కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా చర్చించిన సీఎం ప్రజల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు కొనసాగించాలని సూచించారు. శాఖల్లో దస్త్రాలు పేరుకుపోవడం,మంత్రులు సక్రమంగా సాంకేతికత వినియోగించకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.మంత్రి వద్దకు వచ్చిన దస్త్రం ఎంత సేపు పెండింగ్‌లో ఉంటుందో తనకు తెలుసునని వ్యాఖ్యానించారు.

అమరావతిత : సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశం జరిగింది. కేబినెట్ సమావేశం ముగిసిన తర్వాత మంత్రులతో ప్రత్యేకంగా చర్చించిన సీఎం ప్రజల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ మిగతా..2లో



## బీజేపీ ఎంపీలు
# రాహుల్ గాంధీపై దాడి
### లోక్ సభ స్పీకర్‌కు కాంగ్రెస్ నేతల లేఖ

న్యూఢిల్లీ : న్యూఢిల్లీలోని పార్లమెంట్ ఆవరణలో గురువారం నాడు ఇండియా కూటమి ఎంపీలతో వాగ్వివాదం సందర్భంగా గాయపడిన బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి మీడియాతో మాట్లాడారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ ఎంపీలు కేసీ వేణుగోపాల్, కే సురేశ్, మాణికం ఠాగూర్ లు లేఖ రాశారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అధికార పార్టీకి చెందిన ముగ్గురు ఎంపీలు భౌతిక దాడి చేశారని ఆరోపించారు. తాము శాంతియుతంగా నిరసన తెలుపుతున్నామని, పార్లమెంటులోని బాబాసాహెబ్ అంబేడ్కర్ విగ్రహం నుంచి ప్రదర్శన చేస్తున్నామని కాంగ్రెస్ ఎంపీలు లోక్ సభ స్పీకర్ కు రాసిన లేఖలో పేర్కొన్నారు.'ప్రవేశం ద్వారం నుంచి పార్లమెంటులోకి ప్రవేశించేందుకు ప్రయత్నించగా నిరసన తెలుపుతున్న ఎంపీలను లోపలికి వెళ్లకుండా అడ్డుకున్నారు. ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై అధికార పార్టీకి చెందిన ముగ్గురు మిగతా..2లో

### 10 నెలల దివ్యాంగ చిన్నారుల
## తల్లిదండ్రుల ఖాతా జమ



అమరావతి : ఏపీ ప్రజలకు కూటమి ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ చెప్పింది. గత కొన్ని నెలలుగా ఖాతాలకు జమ కాకుండా ఉన్న నగదును తక్షణం వారి వారి ఖాతాలలో జమ చేసినట్లు ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. గత పది నెలలుగా ఎదుర్కొంటున్న సమస్యను తక్షణం కూటమి ప్రభుత్వం పరిష్కరించడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సాధారణంగా దివ్యాంగ చిన్నారులకు, మానసిక వైకల్య బాధిత పిల్లలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు భవిత కేంద్రాలను గతంలో ఏర్పాటు చేశారు. అయితే ఈ భవిత కేంద్రాల ముఖ్య లక్ష్యం.. దివ్యాంగ చిన్నారులలో మానసిక స్థైర్యం కల్పించడంతో పాటు, వారికి ప్రత్యేక శిక్షణ అందించడమే. ఈ కేంద్రాలు దివ్యంగా చిన్నారులకు వరంగా ఉన్నాయని చెప్పవచ్చు. అయితే ప్రతినెల తమ చిన్నారులను విధిగా వారి తల్లిదండ్రులు కేంద్రాలకు తీసుకురావాల్సి ఉంది. అందుకై రవాణా చార్జీలను మిగతా..2లో

## వైసీపీలోకి ఖాయమేనా? : మాజీ సీఎం జగన్‌ని కలిసిన కాంగ్రెస్ నేత శైలజానాథ్..



2లో

కర్నూల్ : ఏపీలో రాజకీయాలు రోజుకో మలుపు తిరుగుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి పొలిటికల్ పరంగా జంపింగ్‌లు ఎక్కువయ్యాయి.

## ఏ1గా కేటీఆర్..
## ఏ2గా అరవింద్ కుమార్..!!




హైదరాబాద్ త: హైదరాబాద్ ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి ఏసీబీ కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ పేర్లు తెరమీదికి వచ్చాయి. అయితే ఏసీబీ ఎఫ్ఐఆర్ లో మిగతా..2లో

## అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు
# మండిపడిన షర్మిల!

అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం

విజయవాడ : ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల నిత్యం ఏదో ఒక విషయమై తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందిస్తూనే ఉన్నారు. తాజాగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై ఆమె విమర్శలు చేస్తూ ఓ ట్వీట్ చేశారు. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనమని ఆమె విమర్శలు చేశారు. మరోవైపు అమిత్ షా చేసిన వ్యాఖ్యలను అన్ని పార్టీలు ఖండిస్తున్నట్లు కాంగ్రెస్ పేర్కొంది.షర్మిల తన ట్వీట్‌లో బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు బీజేపీ అహంకారానికి నిదర్శనం. భారత రాజ్యాంగానికి ఇది ఘోర అవమానం.




వివరాలు 2లో..

## అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు
# : మండిపడిన షర్మిల!

మొదటి పేజి తరువాయి

దళిత, గిరిజన, బీసీ, మైనారిటీ ప్రజల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీసినట్లే. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని రద్దు చేసి మనుస్మృతిని అమలు చేసేందుకు సంఘ్ పరివార్ కుట్రలో భాగమే ఇదంతా. మనుస్మృతిని బీజేపీ విశ్వసిస్తుంది కాబట్టే అనుక్షణం రాజ్యాంగంపై దాడి చేస్తోంది. రాజ్యాంగ నిర్మాతను ప్రతి సారి హేళన చేస్తోంది.మన రాజ్యాంగం మీద, మన జాతీయ జెండా మీద బీజేపీకి గౌరవం లేదని మరోసారి నిరూపితం అయ్యింది. అంబేద్కర్ ను అవమానించినందుకు అమిత్ షా వెంటనే క్షమాపణలు చెప్పాలి. మంత్రి పదవికి తక్షణం రాజీనామా చేయాలి. అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు ఇవ్వాళ రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ఏపీ క్రాంగెస్ శ్రేణులు పెద్దఎత్తున నిరసనలు వ్యక్తం చేయాలని కోరుతున్నా అని ఆమె ట్వీట్ చేశారు.రాజ్యసభలో రాజ్యాంగంపై చర్చ సందర్భంగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గురించి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై చర్చించాలని కాంగ్రెస్ ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు. అమిత్ షా క్షమాపణలు చెప్పాలని,హెూం మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ తన వ్యాఖ్యలను కావాలనే వక్రీకరిస్తుందని అమిత్ షా అంటున్నారు.

## కేబినేట్‌లో చంద్రబాబు ఆగ్రహాం..

మొదటి పేజి తరువాయి

ఎంపీలు భౌతిక దాడి చేశారని మీ దృష్టికి తీసుకొస్తున్నాం. ఇది ప్రతిపక్ష నేతకు కల్పించిన అధికారాలను ఉల్లంఘించడమే కాకుండా ఎంపీ హెూదాలో ఆయనకు కల్పించిన హక్కులను ఉల్లంఘించడమే. వారి ప్రవర్తన రాహుల్ గాంధీ వ్యక్తిగత గౌరవంపై దాడి చేయడమే కాకుండా మన పార్లమెంటు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం' అని ఎంపీలు పేర్కొన్నారు.'ఈ విషయాన్ని మీరు చాలా సీరియస్ గా తీసుకుని తగిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నాం' అని వారు పేర్కొన్నారు. అంబేద్కర్ పై వ్యాఖ్యల వివాదంపై పార్లమెంటులో నిరసన తెలుపుతున్న సమయంలో బీజేపీ ఎంపీలు తనపై భౌతిక దాడి చేశారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. 2024 డిసెంబర్ 17న రాజ్యసభలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంలో అంబేద్కర్ పై చేసిన అవమానకర వ్యాఖ్యలకు నిరసనగా తాము నిరసన ర్యాలీ చేపట్టినట్లు ఖర్గే బిర్లాకు రాసిన లేఖలో పేర్కొన్నారు.కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఒత్తిడితో తాను బాధపడ్డానని బీజేపీ ఎంపీ ప్రతాప్ చంద్ర సారంగి ఆరోపించారు. తాను మెట్లపై నిలబడి ఉండగా మరో పార్లమెంటు సభ్యుడు తనపై పడటంతో తలకు గాయమైందని సారంగి పేర్కొన్నారు.అయితే ఈ ఆరోపణలను ఖండించిన రాహుల్ తాను పార్లమెంటులోకి వెళ్లేందుకు ప్రయత్నిస్తుండగా ప్రవేశ ద్వారం వద్ద నిరసన తెలుపుతున్న బీజేపీ ఎంపీలు తనను తోసేసి బెదిరించారని చెప్పారు. కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున ఖర్గేను కూడా తోసేశారని ఆరోపించారు.

## వైసీపీలోకి ఖాయమేనా? : మాజీ సీఎం జగన్‌ని కలిసిన కాంగ్రెస్ నేత శైలజానాథ్..

మొదటి పేజి తరువాయి

అయితే ఇప్పటివరకు ప్రతిపక్ష వైసీపీకి చెందిన రాజకీయ నాయకులు, ప్రముఖులు పార్టీని వీడారు. జగన్ సైతం ముఖ్య నాయకులు పార్టీ వీడుతుండటంతో ఏం చేయాలో తోచటంలేదని తెలుస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి బలపేతం చేద్దామని ఇప్పటికే జగన్ ప్లాన్స్ వేశారు. అయితే వరుసపెట్టి పార్టీ సీనియర్లు రాజీనామా చేస్తుండటంతో జగన్ సైతం తల పట్టుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఓ వార్త గత కొన్ని రోజులుగా వైరల్ అవుతోంది.ఏపీ పీసీసీ మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ వైసీపీలోకి రానున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి ఇప్పటికే జగన్‌తో చర్చలు కూడా జరిగిపినట్లు వార్తలు వైరల్ అయ్యాయి. ఇందుకు తగ్గినట్లుగానే తాజాగా ఓ ఫొటో ఆ వార్తలకు బలం చేకూరుస్తోంది. ఈ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో శైలజానాథ్ త్వరలోనే వైసీపీ కండువా కప్పుకోబోతున్నరని నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డిని ఏపీ పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ కలిశారు. కర్నూలులో వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తెర్నేకల్ సురేంద్ర రెడ్డి కుమార్తె వివాహ రిసెప్షన్‌కు హాజరైన సందర్భంలో వైఎస్ జగన్‌ను ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఇకపోతే శైలజానాథ్ అనంతపురం జిల్లాలో పేరొందిన రాజకీయ నాయకుడు. ఆయన రాజకీయ ప్రస్థానం సైతం కాంగ్రెస్ పార్టీతోనే మొదలైంది. జిల్లాలోని సింగనమల నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా కూడా పొందారు. కాంగ్రెస్ పార్టీ ఉనికి లేని సమయంలో సైతం ఆయన పార్టీ కోసం ఎంతో కష్టపడ్డారు. ఏపీ పీసీసీగా కూడా బాధ్యతలు చేపట్టారు.

## ఏ1గా కేటీఆర్.. ఏ2గా అరవింద్ కుమార్..!!

మొదటి పేజి తరువాయి

కేటీఆర్ ఏ1గా,ఏ2గా అరవింద్ కుమార్ పేర్లు నమోదయ్యాయి. అలాగే ఏ3గా హెచ్ఎండీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిప్రైవేట్ కంపెనీ సీఈవో బిఎల్ఎన్ రెడ్డి పైన కూడా ఏసీబీ అధికారులు కేసు నమోదు చేశారు.బీఆర్ఎస్ హయాంలో మంత్రిగా గల కేటీఆర్, ఆర్బీఐ అనుమతి లేకుండా రూ. 55 కోట్ల నిధులను విదేశీ సంస్థకు బదిలీ చేశారన్న ఆరోపణల నేపథ్యంలో ఏసీబీ కేసు నమోదు చేసింది.బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో హైదరాబాద్ లో ఫార్ములా ఈ కార్ రేస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్ రేస్ లో అవినీతి జరిగిందంటూ ఏసీబీ కేసు నమోదు చేసింది. అయితే కేసుకు సంబంధించి మాజీ మంత్రి కేటీఆర్ పేరు వినిపించడంతో గవర్నర్ కు ప్రభుత్వం ఫైల్ పంపించింది. గవర్నర్ నుండి తాజాగా గ్రీన్ సిగ్నల్ రాగా ఏసీబీ రంగంలోకి దిగింది. మాజీ మంత్రి కేటీఆర్ పై 13(1)ఏ, 13(2) పీసీ యాక్ట్‌ల కింద కేసు నమోదు చేసింది ఏసీబీ.అలాగే ఈ కేసులను ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ కింద నమోదు చేయగా..4 సెక్షన్లు నాన్ బెయిలబుల్ కేసులుగా ఏసీబీ ఎఫ్ఐఆర్ లో పేర్కొంది. ప్రభుత్వ నిధులు దుర్వినియోగం చేశారన్న ఆరోపణలతో ఏసీబీ రంగంలోకి దిగి కేసు నమోదు చేయడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఈ ఎఫ్ఐఆర్ కాపీని నాంపల్లి ఏసీబీ కోర్టుకు ఏసీబీ అధికారులు సమర్పించి, కేసు విషయాలను న్యాయమూర్తికి వివరించినట్లు కూడా తెలుస్తోంది.కాగా ఇటీవల ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి కేటీఆర్ స్పందిస్తూ.. ఇందులో అధికారుల ప్రమేయం లేదని, అంతా తనకు తెలుసని కూడా ప్రకటించారు. అలాగే అరెస్ట్ చేస్తే జైలుకు వెళ్లేందుకు కూడా సిద్ధమంటూ ప్రకటించేశారు. జైలుకు వెళితే రోజూ జిమ్ ప్రాక్టీస్ చేస్తానని, ఎప్పుడైనా అరెస్ట్ చేసుకోవచ్చనే రీతిలో కేటీఆర్ కామెంట్స్ చేశారు. తాజాగా ఏసీబీ కేసు నమోదు చేయడం, ఎఫ్ఐఆర్ లో ఏ1గా కేటీఆర్ పేరు నమోదు కావడంతో బీఆర్ఎస్ కొంత ఉలికిపాటుకు గురైందని చెప్పవచ్చు. మరి ఈ కేసుకు సంబంధించి కేటీఆర్ ఏవిధంగా స్పందిస్తారో వేచిచూడాలి.ది

## తీవ్ర ఎఫెక్ట్ .. దూసుకొస్తున్న అల్పపీడనం..

మొదటి పేజి తరువాయి



ఇది క్రమంగా తీవ్ర అల్పపీడనంగా మారే అవకాశాలున్నట్లు వెల్లడించింది. దీని ప్రభావంలో తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ లోని తీర ప్రాంత జిల్లాలపై తీవ్ర ప్రభావం చూపనుందని ఐఎమ్ డీ ప్రకటించింది.బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కోస్తా తీరం వైపు దూసుకొస్తున్నట్లు వాతావరణ విభాగం ప్రకటించింది. బుధవారం నాటికి అది తీవ్ర అల్పపీడనంగా బలపడిందని తెలిపిన అధికారులు.. రానున్న 24 గంట్లోల్లో వాయువ్య దిశగా పయనిస్తూ ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాల వైపు వెళ్లనున్నట్లు ప్రకటించారు. గతకొంత కాలంగా తరచూ అల్పపీడనాలు ఏర్పడుతున్నాయి. కాగా.. కోస్తా తీరం వెంబడి కదలనున్న ఈ అల్పపీడనం కారణంగా శుక్రవారం రోజున ఏపీ, తమిళనాడు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని అధికారులు ప్రకటించారు.అల్పపీడనం కారణంగా.. గురువారం నాడు విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు.. శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపారు. శుక్రవారం నాటికి శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం జిల్లాల్లోనూ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు తెలిపారు. మిగతా కోస్తా ప్రాంతాలతో పాటు వాటి చుట్టుపక్కల ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నట్లు వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.ఆంధ్రప్రదేశ్ లోని తిరుపతి, బాపట్ల, ఏలూరు, అనకాపల్లి, శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం తదితర జిల్లాల్లో బుధవారం తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు పడ్డాయి. కాగా.. తీర ప్రాంతాల్లో సముద్రంలో అల్లకల్లోలంగా మారిపోయింది. సాధారణంగా అయితే.. నవంబరు, డిసెంబరు నెలల్లో ఏర్పడే అల్పపీడనాలు తమిళనాడు సమీపంలో తీరం దాటుతాయి. కానీ వాతావరణ మార్పుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తా ప్రాంతంలో తీరం దాటాల్సిన అల్పపీడనాలు తమిళనాడులో తీరం దాటుతుండగా తమిళనాడులో తీరం దాటాల్సిన అల్పపీడనాలు ఏపీలోని తీర ప్రాంతాలను చేరుతున్నట్లుగా అధికారులు గుర్తించారు. కాగా.. బంగాళాఖాతంలో ఈ ఏడాది చివరి నాటికి మరో అల్పపీడనం ఏర్పడేందుకు అవకాశాలున్నట్లు చెబుతున్నారు. దీని ప్రభావం సైతం ఆంధ్రప్రదేశ్ కోస్తా తీర ప్రాంతాలపై ఉండే అవకాశాలున్నాయని తెలుపుతున్నారు.ప్రస్తుత అల్పపీడనం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ లోని తీరం వెంబడి గంటకు గరిష్ఠంగా 55 కి.మీ. వేగంతో గాలులు వీస్తాయని విశాఖ వాతావరణ కేంద్రంతెలిపింది. ఈ సమయంలో సముద్రం అలజడిగా మారుతుందని తెలిపిన అధికారులు.. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో ఆదివారం వరకు మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరించింది.

# కేబినేట్‌లో చంద్రబాబు ఆగ్రహాం..

మొదటి పేజి తరువాయి



సదస్సులు కొనసాగించాలని సూచించారు.శాఖల్లో దస్త్రాలు పేరుకుపోవడం,మంత్రులు సక్రమంగా సాంకేతికత వినియోగించకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.మంత్రి వద్దకు వచ్చిన దస్త్రం ఎంత సేపు పెండింగ్‌లో ఉంటుందో తనకు తెలుసునని వ్యాఖ్యానించారు. ఇంచార్జ్ మంత్రులు కొందరు జిల్లాలకు వెళ్లకపోవటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.సోషల్ మీడియాను దకొందరు మంత్రులు సద్వినియోగం చేసుకోవడంలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు.కక్ష సాధింపులు కాకుండా విలువలతో కూడిన రాజకీయాలు చేయాలన్న సీఎం స్థానిక సంస్థల్లో అవిశ్వాసం పెట్టే సమయం కుదింపు దస్త్రాన్ని తిరస్కరించారు.అంతకు ముందు కేబినెట్ సమావేశంలో 21 అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకున్నారు.అమరావతి నిర్మాణానికి సంబంధించి సీఆర్డీఏ 42,43 సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. అమరావతిలో 24 వేల 276 కోట్లు విలువైన పనులకు పాలనపరమైన అనువ ıతులిచ్చింది. రాజధాని నిర్మాణానికి హడ్కో ద్వారా 11 వేల కోట్ల రుణం,కేఎఫ్‌డబ్ల్యూ ఆర్థిక సంస్థ ద్వారా 5 వేల కోట్ల రుణం పొందడానికి ఆమోదం తెలిపింది.చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం తమ్మగానిపల్లెలో నూతన కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు 50.21 ఎకరాలను ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి బదిలీ చేసేందుకు ఆమోదం తెలిపింది. ఇటీవల వరద ప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌కు అంగీకారం తెలిపింది. 50 వేల వరకూ ఉన్న రుణాలపై స్టాంప్ డ్యూటీ మినహాయింపును ఆమోదించింది. ధాన్యం కొనుగోలు కోసం మార్క్‌ఫెడ్ ద్వారా వెయ్యి కోట్ల రుణానికి ప్రభుత్వ గ్యారంటీకి..కేబినెట్ సమ్మతి తెలిపింది. ఈ నిధులు పౌరసరఫరాల శాఖకు బదిలీ చేయడానికి అంగీకరించింది.పోలవరం ఎడమ కాలువ పనుల్లో కొన్ని ప్యాకేజీలకు రీ టెండర్‌ను కేబినెట్ ఆమోదించింది. హంద్రీనీవా సుజల స్రవంతి రెండో దశలో పుంగనూరు బ్రాంచ్ కెనాల్ లైనింగ్ పనులకు సమ్మతి తెలిపింది. క్లీన్ ఎనర్జీ కోసం ఎన్టీపీసీ ద్వారా పెట్టే పెట్టుబడులకు జాయింట్ వెంచర్ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 475 జూనియర్ కళాశాలల్లో.. మధ్యాహ్న భోజనం అందించేందుకు నిర్ణయం తీసుకుంది. 32కోట్ల వ్యయంతో ఇంటర్ విద్యార్ధులకు పాఠ్య పుస్తకాలు, స్టడీ మెటీరియల్ ఇవ్వాలని నిర్ణయించింది. విద్యార్థుల్లో నైతిక విలువలు పెంచేందుకు చాగంటి కోటేశ్వరరావుతో ఉపన్యాసాలు ఇప్పించాలని నిర్ణయించింది.ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరు అందించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జల్‌జీవన్ మిషన్ పథకాన్ని గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యంచేసిన అంశంపై కేబినెట్ చర్చించినట్లు సమావేశం తర్వాత చెప్పిన మంత్రి పార్థసారథి కొన్నింటికి రీ టెండర్ పిలవడం సహా మరికొన్ని పెండింగ్ పనులను పూర్తి చేయాలని నిర్ణయించిందన్నారు.

## అక్రమ వలసలతో సమస్య? ట్రంప్ దానిని తొలగిస్తున్నారా?

మొదటి పేజి తరువాయి



యునైటెడ్ స్టేట్స్ లో జన్మించిన వ్యక్తులు ఎవరైనా.. వారు పుట్టుకతోనే అమెరికా పౌరుడిగా పరిగణించబడతారు. ఇది 1868 లో రాజ్యాంగంలో చేర్చిన 14 వ సవరణ పౌరసత్వ క్లాజ్ నుండి వచ్చింది. ఈ సవరణ ఇలా చెప్తుంది:"యునైటెడ్ స్టేట్స్ లో జన్మించిన, దాని అధికార పరిధికి లోబడి ఉన్న వ్యక్తులందరూ యునైటెడ్ స్టేట్స్, వారు నివసిస్తున్న రాష్ట్ర పౌరులుగా పరిగణించబడుతారు" 1952 ఇమ్మిగ్రేషన్ అండ్ నేషనాలిటీ చట్టం కూడా ఇదే తరహాలో అమెరికా పౌరులను నిర్వచిస్తుంది.2022 జనవరిలో అమెరికాలో 11 మిలియన్ల మంది అక్రమ వలసదారులు ఉన్నారని యుఎస్ డిపార్ట్మెంట్ ఆఫ్ హెూమ్ ల్యాండ్ సెక్యూరిటీ అంచనా వేసింది. ఈ సంఖ్యను కొంతమంది విశ్లేషకులు ఇప్పుడు 13 మిలియన్ల నుండి 14 మిలియన్ల వరకు పెంచారు. అమెరికాలో జన్మించిన వారి పిల్లలను ప్రభుత్వం అమెరికా పౌరసత్వం ఉన్నవారిగా పరిగణిస్తుంది. అందువల్ల తమ సంతానానికి అమెరికా పౌరసత్వం కల్పించడం కోసం విదేశీ మహిళలు అమెరికాకు అక్రమంగా వస్తున్నారని ట్రంప్ ఆరోపించారు.అవును. అమెరికాలో విదేశాల తరపున దౌత్యవేత్తలుగా విధులు నిర్వర్తిస్తున్నవారికి అమెరికాలో జన్మించిన పిల్లలకు అమెరికా పౌరసత్వం లభించదు. ఆ దౌత్య వేత్తలు యునైటెడ్ స్టేట్స్ అధికార పరిధికి లోబడి ఉండరు కనుక వారి పిల్లలకు బర్త్ రైట్ సిటిజన్ షిప్ వర్తిచదు.అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న వారి పిల్లలకు పౌరసత్వ నిబంధన వర్తిస్తుందో లేదో సుప్రీంకోర్టు స్పష్టంగా ప్రస్తావించలేదు. అమెరికాలో జన్మహక్కు పౌరసత్వానికి సంబంధించిన కేసు 1898 నుండి ఉంది. ఆ కేసులో చైనా నుండి చట్టబద్ధంగా వలస వచ్చిన ఒక వ్యక్తికి అమెరికాలో 1873 లో జన్మించిన కుమారుడు యు.ఎస్ పౌరుడని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే, చైనా నుంచి వలసలపై తీవ్ర ఆంక్షలు విధించిన సమయంలో, ఆ వ్యక్తి కుమారుడు వాంగ్ కిమ్ ఆర్క్ ను చైనా పర్యటన నుంచి తిరిగివస్తుండగా, అమెరికాలోకి రీఎంట్రీ నిరాకరించారు.అమెరికాలో జన్మించిన జాన్ ఎల్క్ స్థానిక అమెరికన్ తెగకు చెందిన వ్యక్తిగా జన్మించినందున అతను పౌరుడు కాదని, అందువల్ల అమెరికా అధికార పరిధికి లోబడి ఉండడని 1884లో ఓటరు నమోదు వివాదంలో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. కాంగ్రెస్ 1924 లో స్థానిక అమెరికన్లకు అమెరికా పౌరసత్వాన్ని విస్తరించింది.దేశంలో జన్మించిన ప్రజలందరూ పౌరులుగా ఉండాలని చట్టసభ సభ్యులు కోరుకుంటే, పౌరులు యునైటెడ్ స్టేట్స్ యొక్క "అధికార పరిధికి లోబడి ఉండాలి" అని పేర్కొంటూ 14 వ సవరణలో క్లాజును చేర్చేవారు కాదని కొందరు పండితులు వాదిస్తున్నారు. ఆ క్లాజ్ చట్టవిరుద్ధంగా దేశంలోకి ప్రవేశించిన వ్యక్తులను, వారి యూఎస్ లో జన్మించిన పిల్లలను మినహాయించిందని వారు వాదిస్తున్నారు. చట్టవిరుద్ధంగా దేశంలో ఉన్న తల్లిదండ్రులకు అమెరికాలో జన్మించిన పిల్లలు యుఎస్ అధికార పరిధికి లోబడి ఉండరని, అందువల్ల వారికి పౌరసత్వం ఇవ్వకూడదని పేర్కొంటూ 2022 లో పార్లమెంటులో ఒక బిల్లను ప్రవేశపెట్టారు.పౌరసత్వాన్ని నియంత్రించే అధికారాన్ని రాజ్యాంగం కాంగ్రెస్ కు ఇస్తుంది. ఏ అధ్యక్షుడు కూడా కార్యనిర్వాహక ఉత్తర్వులను ఉపయోగించి పౌరసత్వ నియమాలను పునర్నిర్వచించడానికి ఇప్పటివరకు ప్రయత్నించలేదు. కానీ, ట్రంప్ అలా చేస్తామని హామీ ఇస్తున్నారు. జన్మహక్కు పౌరసత్వాన్ని పునర్నిర్వచించడానికి ట్రంప్ కార్యనిర్వాహక ఉత్తర్వు జారీ చేయవచ్చు. అయితే, ఈ కార్యనిర్వాహక ఉత్తర్వును న్యాయస్థానాలలో సవాలు చేసే అవకాశముందని న్యాయ నిపుణులు చెబుతున్నారు. చివరకు ఇది ఈ సమస్యను సుప్రీంకోర్టు వైపు మళ్లించి జన్మహక్కు పౌరసత్వానికి ఎవరు అర్హులో నిర్ణయించే అధికారాన్ని సుప్రీంకోర్టుకు ఇచ్చే అవకాశముంది. రాజ్యాంగం జన్మహక్కు పౌరసత్వాన్ని పరిరక్షిస్తుందని న్యాయస్థానాలు నిర్ణయిస్తే, రాజ్యాంగ సవరణ ద్వారా మాత్రమే అది సాధ్యమవుతుంది. రాజ్యాంగ సవరణకు ఉభయ సభల్లో మూడింట రెండొంతుల ఆమోదం, మూడొంతుల రాష్ట్ర సభల ఆమోదం అవసరం. ఈ ప్రక్రియకు సంవత్సరాలు పట్టే అవకాశం ఉంది. 1992 నుంచి అమెరికాలో రాజ్యాంగాన్ని సవరించలేదు.

## హైకోర్టులో మోహన్‌బాబుకు చుక్కెదురు..!

మొదటి పేజి తరువాయి

మోహన్ బాబు న్యాయవాది కోరగా మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. తదుపరి విచారణను సోమవారానికి వాయిదా వేసింది. అయితే సోమవారం వరకు అరెస్ట్ చేయకుండా..ఆదేశాలు ఇవ్వాలని మోహన్‌బాబు న్యాయవాది కోర్టును కోరారు. కౌంటర్ దాఖలు చేశాకే తీర్పు ఇస్తామని హైకోర్టు తెలిపింది.కాగా, కుటుంబ గొడవల్లో భాగంగా.. న్యూస్ కవరేజ్‌కు వచ్చిన ఓ మీడియా ప్రతినిధిపై దాడి కేసులో మోహన్ బాబు పై పోలీసులు పలు సెక్షన్ల కింద కేసులు నమోదు చేసి.. నోటీసులు ఇచ్చిన విషయం తెలిసిందే. మీడియా ప్రతినిధిపై దాడి ఘటనలో మోహన్ బాబుపై మొదట బీఎన్ఎస్ 118(1) సెక్షన్ కింద కేసు నమోదు చేయగా.. లీగల్ ఒపీనియన్ తీసుకున్న పోలీసులు 109 సెక్షన్ కింద హత్యాయత్నం కేసు కూడా పెట్టారు. ఈ క్రమంలోనే.. మోహన్‌బాబు తనను అరెస్టు చేయకుండా ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.కాగా, మంచు ఫ్యామిలీలో డిసెంబర్ 10వ తేదీన రాత్రి సమయంలో చోటుచేసుకున్న గొడవలో మోహన్ బాబు ఓ మీడియా ప్రతినిధిపై దాడి చేశారు. ఈ క్రమంలోనే రాచకొండ పోలీసులు మోహన్ బాబుతో పాటు మంచు మనోజ్, మంచు విష్ణుకు నోటీసులు జారీ చేశారు. డిసెంబర్ 11న ఉదయం పదిన్నరకు సీపీ ఆఫీసులో విచారణకు హాజరుకావాలని నోటీసుల్లో పేర్కొనగా.. మంచు మనోజ్, మంచు విష్ణు విచారణకు హాజరయ్యారు. అదే సమయంలో మోహన్ బాబు హైకోర్టును ఆశ్రయించగా.. డిసెంబర్ 24 వరకు మోహన్ బాబుకు మినహాయింపు ఇస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది.ది

## 10 నెలల దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రుల ఖాతా జమ

మొదటి పేజి తరువాయి

ప్రభుత్వమే భరిస్తుంది. ఒక్కొక్క విద్యార్థికి నెలకు రూ. 300 చొప్పున ప్రభుత్వం రవాణా చార్జీలను అందజేయాలి.కానీ 10 నెలలుగా దివ్యాంగ చిన్నారుల తల్లిదండ్రుల ఖాతాకు డబ్బులు జమ కాకపోవడంతో, పలువురు తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. ఈ విషయాన్ని తెలుసుకున్న సీఎం నారా చంద్రబాబు నాయుడు..దివ్య అంటే చిన్నారులకు అందించే డబ్బులు జమలో సైతం గత ప్రభుత్వం ఇంత నిర్లక్ష్యం వహించిందా అంటూ అధికారులను నిలదీశారు. ఎన్ని నెలలు బకాయిలు ఉంటే అన్ని నెలల డబ్బులను వెంటనే వారి ఖాతాలో జమ చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.దీంతో పది నెలలుగా బకాయి పడ్డ రవాణా చార్జీల నగదును ఒక్కొక్కరికి రూ. 3000 చొప్పున ప్రభుత్వం జమ చేసింది. తమ కష్టాన్ని అర్థం చేసుకున్న ప్రభుత్వం నగదును ఖాతాలకు జమ చేయడంపై దివ్యాంగ తల్లిదండ్రులు ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. మరి మీ ఖాతా ఒకసారి చెక్ చేసుకోండి.. నగదు జమ అయిందో కాలేదో సరిచూసుకోండి.

## అసెంబ్లీలో ఫార్ములా రేస్‌పై చర్చకు బీఆర్ఎస్ పట్టు..

హైదరాబాద్: కేటీఆర్‌ను అప్రతిష్టపాలు చేసి బీఆర్ఎస్‌ను ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అసెంబ్లీ నడిచే సమయంలో ఒక ఎమ్మెల్యేపై అక్రమ కేసు పెట్టారని చెప్పారు. ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో స్పీకర్ చాంబర్‌లో కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. ఫార్ములా-ఈ కార్ రేస్ అంశంలో రకరకాల లీకులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. తాము ఎలాంటి తప్పు చేయలేదన్నారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు ఫార్ములా-ఈ రేస్ నిర్ణయం తీసుకున్నామన్నారు. తాము తప్పు చేశామంటున్నారని, సభలో చర్చించి అదేదో చెప్పాలని డిమాండ్ చేశారు. తాము చేసింది ఎందుకు తప్పుకాదో ఈ సభ ద్వారా మేం కూడా ప్రజలకు చెబుతాం. మీరు పెట్టింది అక్రమ కేసు కాకుంటే ఈ సభలో చర్చించాలన్నారు. తాము తప్పు చేయలేదని.. రాష్ట్రం కోసం చేశామని కేటీఆర్ చెప్పారన్నారు. అక్రమ కేసు పెట్టినప్పుడు కేటీఆర్‌కు చెప్పుకునే అవకాశం ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ 420 హామీలపై నిలదీస్తున్నందుకు, లగచర్ల రైతుల తరపున పోరాటం చేస్తున్నందుకు కేటీఆర్‌పై కేసు పెట్టారని విమర్శించారు. ఈ క్రమంలో సభ సజావుగా నడిచేందుకు సహకరించాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు. అయితే ఫార్ములా-ఈ రేస్ విషయంలో స్పష్టమైన హామీ ఇస్తే సహకరిస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. అది ఒక సభ్యుడికి సంబంధించ అంశమని, ముందు బిల్లులపై చర్చిద్దామని స్పీకర్ అన్నారు. అందుకు ఒప్పుకోని బీఆర్ఎస్ ఎమ్మెల్యే ఫార్ములా-ఈ కార్ రేస్‌పై చర్చకు పట్టుపట్టారు. భూ భారతి బిల్లుపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చర్చను ప్రారంభించడంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్పీకర్ పోడియం ముందు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో సభను స్పీకర్ వాయిదా వేశారు.

## క్రిమినల్స్ చేతికి 'ధరణి'.. 'భూ భారతి'

మొదటి పేజి తరువాయి

- క్రిమినల్ కేసులున్న సంస్థలను ఐఎల్ అండ్ ఎల్ఎఫ్ఎస్ సంస్థ టేకోవర్ చేసుకుందన్నారు. అవకతవకలకు పాల్పడిన సంస్థకు ధరణి పోర్టల్ బాధ్యతను అప్పగించారని మండిపడ్డారు. ధరణి పోర్టల్ దక్కగానే ఈ సంస్థ పేరు, యాజమాన్యం మారిందని తెలిపారు. 37ఏ ఫాల్కన్ హెచ్చీ అనే ఫిలిప్పీన్ కంపెనీ, ఆ తర్వాత సింగపూర్ కంపెనీ ఇందులోకి వచ్చాయన్నారు. 50 లక్షల మంది రైతులు, వారి భూముల వివరాలను ఈ సంస్థ చేతిలో పెట్టారని సీఎం రేవంత్ ఆరోపించారు. ట్యాక్స్ హెవెన్ దేశాల కంపెనీల చేతిలో మన ధరణి పోర్టల్ పెట్టారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఫిలిప్పీన్స్, సింగపూర్, కెమెన్ హైలాండ్స్, వర్జిన్ ఐలాండ్ మీదుగా ధరణి పోర్టల్ తిరిగిందన్నారు పోర్టల్ నిర్వహణ ఏ కంపెనీ చేతిలోకి వెళ్లినా... సీఈవోగా మాత్రం గాదె శ్రీధర్ రాజే ఉన్నారని సీఎం రేవంత్ చెప్పారు. భూ భారతి బిల్లుకు సభ ఆమోదం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం అనంతరం తెలంగాణ అసెంబ్లీ భూ భారతి బిల్లుకు ఆమోదం తెలిపింది. దీంతో ధరణి స్థానంలో భూ భారతి కొనసాగనుంది.

కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం విలువ రూ. 600 కోట్లు: రేవంత్ రెడ్డి

ఫార్ములా ఈ-కార్ రేసింగ్ పై శాసనసభలో చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ సభ్యులు గందరగోళం సృష్టించారు. స్పీకర్ పోడియంలోకి కూడా దూసుకుపోయారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... అసెంబ్లీలో ఫార్ములా ఈ-కార్ రేసింగ్ పై చర్చించాలని ఇంతకాలం కేటీఆర్ ఎందుకు అడగలేదని ప్రశ్నించారు. ఈ-కార్ రేసింగ్ ప్రతినిధులు తనను కలిశారని... రూ. 600 కోట్ల పెండింగ్ నిధులు రావాల్సి ఉందని... వాటిని ఇవ్వాలని అడిగారని రేవంత్ చెప్పారు. మీరు ఓకే అంటే మరోసారి రేసింగ్ నిర్వహిస్తామని చెప్పారని తెలిపారు. ఎఫ్ఈవో ప్రతినిధులు తనను కలిసిన తర్వాతే తనకు ఈ విషయం తెలిసిందని చెప్పారు. కార్ రేస్ నిర్వాహకులతో కేటీఆర్ కుదుర్చుకున్న ఒప్పందం రూ. 600 కోట్ల విలువైనదని రేవంత్ అన్నారు. పెండింగ్ డబ్బుల కోసం నిర్వాహకులు తన వద్దకు వచ్చినప్పుడే ఆ విషయం తన దృష్టికి వచ్చిందని చెప్పారు. తాను జాగ్రత్త పడటం వల్ల రూ. 450 కోట్లు మిగిలాయని అన్నారు. ఈ విషయంపై ఏసీబీ విచారణ జరుగుతోందని అన్నారు. కేటీఆర్ వేసిన పిటిషన్ పై హైకోర్టులో విచారణ జరుగుతోందని... అందువల్ల తాను ఎక్కువ మాట్లాడడంలేదని చెప్పారు.

## సభ్య సమాజం సిగ్గు పడేలా బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరిస్తున్నారు మంత్రి పొంగులేటి



హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా కొనసాగుతున్నాయి. భూ భారతి బిల్లుపై ప్రభుత్వం చర్చిస్తుండగా... ఫార్ములా ఈ-రేస్ అంశంపై చర్చకు బీఆర్ఎస్ సభ్యులు పట్టుబడుతున్నారు. స్పీకర్ పోడియంలోకి కూడా బీఆర్ఎస్ సభ్యులు చొచ్చుకుపోయారు. బీఆర్ఎస్ సభ్యుల ఆందోళన మధ్యే మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగించారు. భూ భారతి బిల్లును ఆమోదించకుండా బీఆర్ఎస్ అడ్డుకుంటోందని పొంగులేటి మండిపడ్డారు. సభ్య సమాజం సిగ్గుపడేలా ఆ పార్టీ సభ్యులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ధరణి పోర్టల్ తప్పులతడక అనే విషయం కేసీఆర్ కు కూడా తెలుసని చెప్పారు. కేసీఆర్ 80 వేల పుస్తకాలు చదివారని... పుస్తకాలను క్షుణ్ణంగా చదివి ధరణి పోర్టల్ ను రూపొందించి ఉంటారని తాము భావించామని అన్నారు. మూడేళ్లకే ధరణి పోర్టల్ కు వందేళ్లు నిండాయని చెప్పారు. భూ భారతి బిల్లును సభలో ప్రవేశ పెట్టినప్పుడు కేసీఆర్ కూడా సూచనలు చేస్తారని భావించామని... కానీ, కేసీఆర్ అసెంబ్లీకి రాలేదని పొంగులేటి విమర్శించారు. సభలో బీఆర్ఎస్ నేతల చిల్లర వేషాలను ప్రజలు హర్షించరని చెప్పారు.

## అంబేద్కర్ పై అమిత్ షా వాఖ్యలు వెనక్కితీసుకోవాలి

### దొమ్మాటి శివకుమార్, దళిత జర్నలిస్టుల ఫోరమ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై క్షమాపణలు చెప్పాలని దళిత జర్నలిస్టుల ఫోరమ్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు దొమ్మాటి శివకుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అంబేద్కర్, అంబేద్కర్ అంటూ పదే పదే అనడం ఇప్పుడు ఓ ఫ్యాషన్‌గా మారింది...దీనికి బదులుగా దేవుడిని ఇన్నిసార్లు స్మరిస్తే.. స్వర్గానికి వెళ్లొచ్చని, ఏడు జన్మలకు పుణ్యం వస్తుందని సాక్షాత్తు పార్లమెంట్ లో అమిత్ షా అనడం తన అహంకారానికి నిదర్శనము అన్నారు. దేశంలోనే ఉన్నతమైన పదవుల్లో ఉండి అంబేద్కర్ ను అవమానించడం సరికాదన్నారు. ప్రపంచ మేధావి అంబేద్కర్ ను అవమానించే హక్కు మీకు లేదని, అంబేద్కర్‌ను అవమానించిన అమిత్ షాను వెంటనే మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే ఈరోజు పార్లమెంట్లో ఉన్నతమైన పదవి అనుభవిస్తున్నారని తెలిపారు. ఆ మహానుభావులు పెట్టిన బిక్షాన్ని మర్చిపోయి నోటికొచ్చినట్లు మాట్లాడటం సబాబు కాదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ను కించపరిచి మాట్లాడినందుకు అమిత్ షా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశంలో దళితుల సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

## అంబాత్రయ క్షేత్రం అమ్మవార్లపై అద్భుతమైన పాటలను రూపొందించిన మీసాల రామన్న ను శ్రీశ్రీశ్రీ పరా శ్రీ ఘన సన్మానం



తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, (శుభోదయం న్యూస్): శ్రీశ్రీశ్రీ అంబాత్రయ క్షేత్రంలోని ముగ్గురమ్మల పుణ్యక్షేత్ర పాటలను. నారాయణపేట జిల్లా, ఊట్కూరు మండలం, బిజ్వారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ గురువు గారి చేతుల మీదుగా 4 పాటలను ఆవిష్కరణ చేయడం జరుగుతుందని, అక్షయ రికార్డింగ్ స్టూడియో అధినేత, గాయకుడు మీసాల రామన్న తెలిపారు.ఈ



సందర్భంగా ఆదిత్య పరా శ్రీ మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భవిష్యత్తులో పాటలను రూపొందించాలని తెలియజేస్తూ, మీసాల రామన్నను, వారి బృందాన్ని ఘనంగా సన్మానం చేశారు. మీసాల రామన్న మాట్లాడుతూ... ఎంతో పవిత్రమైన ముగ్గురమ్మల పుణ్యక్షేత్రన్ని తెలియజేస్తూ అక్షయ రికార్డింగ్ స్టూడియో ఆధ్వర్యంలో, మీసాల రామన్న సారధ్యంలోని 4 పాటలను శ్రీశ్రీశ్రీ ఆదిత్య పరా శ్రీ గురువుగారి చేతుల మీదుగా పాటలను ఆవిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోగిని వ్యవస్థ నిర్మూలన రాష్ట్ర అధ్యక్షులు హాజమ్మ. సీనియర్ కళాకారులు అంజనేయులు, రచయిత ఉందేకోటి కృష్ణయ్య, తబల ప్రవీణ్, తెలంగాణ దండోరా రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఈదునూరి నాగమణి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీసాల రుద్రమదేవి, మీసాల రామన్న కళాబృందం తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వృత్తి, జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలి




వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): గ్రామీణ వృత్తి జానపద కళాకారులను ప్రభుత్వం ఆదుకోవాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు అవ్వారు గోవర్ధన్ అన్నారు.ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ సమావేశం వలిగొండ మండల కేంద్రం ప్రజా సంఘాల కార్యాలయం లో జిల్లా అధ్యక్షులు గంటెపాక శివ అధ్యక్షతన జరిగింది.వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కాళ్ళకి గజ్జె కట్టి తమ ఆట పాటలతో ఊరూరు తిరిగి ప్రజలను చైతన్య పరచి, రాష్ట్రం ఏర్పాటు లో కీలకంగా పనిచేయడం జరిగింది.నేటి ప్రభుత్వం కళాకారులకు గుర్తింపు కార్డులు ఇచ్చి,50 సంవత్సరాలు నిండిన ప్రతి కళాకారునికి పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వారు డిమాండ్ చేశారు. అర్హులైన ప్రతి కళాకారునికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ సభ్యులు దేశపాక రవి, జిల్లా ఉపాధ్యక్షులు సిరిపంగి శ్రీరాములు,గుండు నర్సింహా, మేడి ముకుంద, జిల్లా కమిటీ సభ్యులు శ్రీ కృష్ణ, సురేష్, హనుమంతు,లక్ష్మన్, నర్సింహా, నరేష్,మధు, గణేష్,వి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలి: కమిషనర్ ధ్యాన చంద్ర



విజయవాడ: (శుభోదయం న్యూస్) : నగరంలోని ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించే విధంగా అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా బృందావన కాలనీ, ఆయుష్ హాస్పిటల్ పరిసర ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న ఖాళీ స్థలాలలో ప్రజలకు ఉపయోగపడేలా అభివృద్ధి చేయాలని, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ప్రజలకు కల్పించాలని, అందుకు అనుగుణంగా స్థలాలను గుర్తించి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ కలెక్టర్ శుభం నొకవల్, చీఫ్ సిటీ ప్లానర్ , జి వి జి ఎస్ వి ప్రసాద్, ఎస్టేట్ ఆఫీసర్ టి శ్రీనివాస్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ మోహన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశ్నించే గొంతులను అణచివేసే ధోరణి మానుకోవాలి

### అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం : ఏఐవైఎఫ్



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): ఎలాంటి పిలుపులు లేకున్నా కూడా తెల్లవారుజామున ఏఐవైఎఫ్ నేతలను అరెస్టు చేయడం జరిగినది.వలిగొండ మండల కేంద్రంలోని ఏఐవైఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి సుద్దాల సాయికుమార్ మాట్లాడుతూ ప్రభుత్వంతో స్నేహపూర్వకంగా ఉన్నా కూడా వామపక్ష ప్రజా సంఘాల నాయకులను అరెస్టు చేయడం ఏమిటని ఆవేదన వ్యక్తం చేశారు, గత ప్రభుత్వాల మాదిరిగానే ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం అదే మాదిరిగా అక్రమ అరెస్టు చేయటం ఏమిటని ప్రశ్నించారు. ప్రశ్నించే గొంతులను అణిచివేసే ధోరణిలను అవలంబించడం మానుకోవాలని ప్రజా పాలనపై దృష్టి సారించి ప్రజా సమస్యలు తీర్చాలని అన్నారు అదేవిధంగా ప్రభుత్వ విద్యా సంస్థలు, ఆదర్శ పాఠశాలలలో అనేక మౌలిక వసతులు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు విద్యార్థులపై ప్రిన్సిపాల్ మానసిక ఒత్తుడులకు గురి చేస్తున్నారని అన్నారు వెంటనే విద్యాశాఖ అధికారులు అన్ని విద్యాసంస్థలలొ పర్యవేక్షించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## పారిశుద్ధ్య కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన బిజెపి నాయకులు

### మృతుడు నరసింహా కుటుంబానికి డబల్ బెడ్ రూమ్ 30 లక్షల రూపాయలు కేటాయింపు



జిన్నారం, (శుభోదయం న్యూస్): గత నెల లో పారిశుద్ధ్య పనులు చేస్తూ ప్రమాదవశాత్తు మృతి చెందిన నరసింహ కుటుంబానికి డబుల్ బెడ్ రూం, ముప్పై లక్షల రూపాయలు కేటాయించడం తో తమకు న్యాయం చేసిన అందరికీ మృతుని కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా నరసింహ మృతి చెందిన రోజున వారి కుటుంబానికి అండగా నిలిచి, తమ కుటుంబానికి న్యాయం జరిగేలా చేసిన మెదక్ ఎంపీ రఘునందనరావు, జిల్లా కలెక్టర్ క్రాంతి,బిజెపి పార్టీ బొల్లారం మున్సిపల్ శాఖ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి, జిల్లా పార్టీ నాయకులు రవీందర్ రెడ్డి, శ్రీకాంత్ చారి లకు ఆ కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమ కుటుంబానికి అండగా నిలబడి తమకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చిన కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కృషి మరువలేనిది అని అన్నారు. మెదక్ ఎంపీ రఘునందనరావు తో చర్చించి జాతీయ స్థాయి అధికారులతో మాట్లాడి తమ కుటుంబానికి ఆర్థిక సహాయం అందేలా చేయడంలో ఆనంద్ కృష్ణారెడ్డి పాత్ర మరువలేనిదని వారు అన్నారు. అంతేకాకుండా బొల్లారం మున్సిపల్ పరిధిలోని అందరు కౌన్సిలర్లు తమ కుటుంబానికి అండగా నిలబడి తమకు డబుల్ బెడ్ రూం కేటాయించడంలో సహాయసహకారాలు అందించడం పట్ల వారు కృతజ్ఞతలు వ్యక్తపరిచారు. మృతుడు నరసింహ కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ఆనంద్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ తమ పార్టీ ఎప్పుడూ పేదలకు సాయం చేయడం లో ఎప్పుడూ ముందుంటుందని అన్నారు. మెదక్ ఎంపీ రఘునందనరావు, జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సహకారం వల్లే మృతుని కుటుంబానికి న్యాయం జరిగేలా చేయగలిగామని, జాతీయ స్థాయి కర్మ చారి అధికారులతో సంప్రదింపులు జరిపి ఆయన ముప్పై లక్షల రూపాయలు కేటాయించేలా చేయడం జరిగిందని తెలిపారు. నిరుపేదలకు ఎటువంటి కష్టం వచ్చినా ముందుండి ఆయా కుటుంబాలను ఆదుకుంటూ తనవంతు కృషి చేస్తానని మరో సారి ఆయన ఉద్ఘాటించారు.

## పన్నులతో పేద ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): పన్నులతో పేద ప్రజల నడ్డి విరిచేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. నూతన మున్సిపాలిటీల ఏర్పాటులో భాగంగా సంగారెడ్డి జిల్లాలోని గుమ్మడిదల అనుబంధం గ్రామాలను నూతన మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్న గ్రామాల ప్రజలను పన్నుల పేరుతో నిరుపేద ప్రజల నడ్డి విరిచేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి కుట్రలు చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గుమ్మడిదల అనుబంధ గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయడం కారణంగా ఉపాధి హామీ పనులు నిలిచిపోవడమే కాక రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వాపోయారు. అంతేకాక పన్నులు తీవ్రస్థాయిలో పెరిగి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారని అన్నారు. దేశంలోనే వ్యవసాయ ఆదర్శ మండలంగా పేరు గాంచిన గుమ్మడిదల అనుబంద గ్రామాలను గ్రామాలుగానే కొనసాగించాలని డిమాండ్ చేశారు.

## కేటీఆర్ ను ధైర్యంగా ఎదుర్కోలేకే అక్రమ కేసులు

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి



గుమ్మడిదల (శుభోదయం న్యూస్) : కేటీఆర్ ను ధైర్యంగా ఎదుర్కోలకే అక్రమ కేసులు పెడుతున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఈ-కార్ రేస్ వ్యవహారంలో అక్రమంగా కేసులు పెట్టడంపై బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి స్పందించారు. ఈ సందర్భంగా గుమ్మడిదల మండల కేంద్రంలోని సిజీఆర్ ట్రస్ట్ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ.. ఈ-కార్ రేస్ వ్యవహారంలో అసెంబ్లీలో బహిరంగ చర్చకు సిద్ధమని ప్రకటించినప్పటికీ కేటీఆర్ పై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుచేటని అన్నారు. ప్రజల్లో అతి కొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం పై వ్యతిరేకత రావడం గత బీఆర్ఎస్ ప్రభుత్వం పై ప్రజల్లో ఆదరణ పెరగడం చూసి కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి పనులను చేస్తుందని ఆరోపించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ధైర్యంగా ఎదుర్కోలేకే అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి కేసులు ఎన్ని పెట్టిన ప్రజల పక్షాన ప్రతిపక్షంగా ఎల్లప్పుడూ బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇలాంటి పనులను మానుకోవాలని హెచ్చరించారు. లేకుంటే అతి కొద్ది రోజుల్లోనే రేవంత్ రెడ్డి సర్కార్ కుప్పకూలడం ఖాయమని అన్నారు.

## కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్‌కు ఘనంగా నివాళులు

### పూలమాలలు వేసి నివాళులు అర్పించిన మాదిరి ప్రిథ్వీరాజ్ ముదిరాజ్



పటాన్చెరు (శుభోదయం న్యూస్) : పర్యావరణహిత వాహనాలు భవిష్యత్తు అవసరం, బీఆర్ఎస్ యువ నాయకుడు మరియు ఎండిఆర్ ఫౌండేషన్ కో-ఫౌండర్ మాదిరి ప్రిథ్వీరాజ్ పటాన్ చెరులోని వేణు మోటార్స్



షోరూమ్ ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. మరియు పటాన్చెరువు మండలం పోచారం గ్రామానికి చెందిన సాయి కొడుకు మొదటి పుట్టినరోజు కార్యక్రమం అశోక్ నగర్ వేడుక కన్వెన్షన్ హాల్లో జరగగా కలిసి ప్రిథ్వీరాజ్ కలిసి ఆశీర్వదించడం జరిగింది.బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మిరాజ్ ఖాన్ గారి సోదరి వివాహానికి హైదరాబాద్ అత్తాపూర్ ఎస్ఎన్ఆర్ కన్వెన్షన్ లో కార్యక్రమానికి ప్రిథ్వీరాజ్ పాల్గొనడం జరిగింది.

## ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



పాపన్నపేట, మండల రిపోర్టర్ రవి, (శుభోదయం న్యూస్) : మండల కేంద్రమైన పాపన్నపేట లో ఏడుపాయల ఆలయ మాజీ డైరెక్టర్ సుంకరి కృష్ణ గురుస్వామి స్వగృహంలో శుక్రవారం ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ నిర్వహించారు.ఈ మహా పడిపూజ బద్దపురం సంగమేశ్వర్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించగా పాపన్నపేట,టేక్మాల్ మండలాల నుండి భారీ సంఖ్యలో అయ్యప్ప స్వాములు హాజరై పూజలో పాల్గొన్నారు.సుంకరి కృష్ణ గురుస్వామి మహాపడి ని వెలిగించగా అయ్యప్ప స్వాముల భజనలో భాగంగా పాడిన పాటలు అందరిని ఆకట్టుకున్నాయి.అనంతరం స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా సుగుణాకర్ గురుస్వామి,వెంకట్ గౌడ్ స్వామి,శివ స్వామి,బాలయ్య స్వామి,అనిల్ స్వామి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కె.టీ.ఆర్ పై అక్రమ కేసులు ఎత్తివేయాలి

### కాంగ్రెస్ 420 హామిలు నేరవేర్చాలని రిలే నిరహారదీక్షలు

### రామగుండం మాజీ శాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్







రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) ఫార్ములా ఈ-కార్ రేసింగ్‌తో ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ, హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచింది బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ గారు. రాజకీయ కక్షలతో కే.టీ.ఆర్ గారిపై అక్రమ కేసులు. బీఆర్ఎస్ కేటీఆర్ను బద్నాం చేయాలన్న లక్ష్యంతో, అక్రమ కేసులతో కక్ష సాధింపులకు రేవంత్ సర్కార్ దిగుతుందని కె.టీ.ఆర్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 420 హామిలు నేరవేర్చాలని రామగుండం మాజీశాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ గారు డిమాండ్ చేశారు. శుక్రవారం గోదావరిఖని ప్రధాన చౌరస్త టి.బి.జి.కె.ఎస్ కార్యాలయం ఆవరణలో .టీ.ఆర్ పై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ 420 హామిలు నేరవేర్చాలని రామగుండం మాజీశాసనసభ్యులు, పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రిలేనిరహారదీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు మాట్లాడుతూ.ఏదో ఒక విధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మాజీ మంత్రి కేటీఆర్ను బద్నాం చేయాలన్న లక్ష్యంతో, అక్రమ కేసులతో కక్ష సాధింపులకు రేవంత్ సర్కార్ దిగుతుందన్నారు. ఎన్ని అక్రమ కేసులు పెట్టినా.. ఎన్ని అబద్ధపు ప్రచారాలు చేసినా ఇలాంటి ఉడత ఊపులకు బెదిరేది లేదన్నారు. రాష్ట్రం లో నడుస్తోంది ప్రజాపాలన కాదని పోలీసు పాలన అన్నారు. ప్రశ్నిస్తే కేసులు నిలదిస్తే ఆరెస్ట్ లు చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన హామిలను నేరవేర్చకుండా ప్రజలను డైవట్ చేసుందుకు కేటీఆర్ గారిపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఉద్యమాల గడ్డ రామగుండం నుండి రెవంత్ రెడ్డి పాలన పతనంప్రారభంమైయుందన్నారు. కే.టీ.ఆర్ గారిపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేసేదాకా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రిలే నిరహారదీక్షలు సాగుతాయని హెచ్చరించారు. రాబోవు కాలంలో ప్రజా కోర్టులో రేవంత్ సర్కారుకి తగిన శాస్తి జరగడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మూల విజయ రెడ్డి, గోపు అయులయ్య యాదవ్, కార్పోరేటర్లు గాధం విజయ, బాదె అంజలి, జనగామ కవిత సరోజిని నాయకులు నారాయణదాసు మారుతి, అచ్చే వేణు బోడ్డు రవీందర్ మేతుకు దేవరాజ్ రాకం వేణు జిట్టవేన ప్రశాంత్ ముదిరాజ్ సట్టు శ్రీనివాస్ తోకల రమేష్ నూతి తిరుపతి సింహచలం రత్నకర్ చెలకలపల్లి శ్రీనివాస్ జక్కుల తిరుపతి నీరటి శ్రీనివాస్ కృష్ణస్వామి ఇరుగురాళ్ల శ్రావన్ చింటూ రామరాజు ఆవునూరి వెంకటేష్ ముద్దసాని సంధ్యా రెడ్డి కొడి రామకృష్ణ యాసర్ల తిమ్మెతి కర్రి ఓదేలు గడ్డం నారాయణ నిట్టూరి రాజు బోయ రాజ్ శేఖర్ నవిత నాగరాజు సారయ్య నాయక్ అల్లి గణేష్ బచ్చాల రాములు కనకలక్ష్మి సరళ రవి కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టిపిసిలో జెడ్పిహెచ్ఎస్

### హైస్కూల్ విద్యార్థులకు యాంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా ఏసిపి రమేష్





గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్)ఎన్టిపిసి లో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు, రామగుండం ఎన్టీపీసీ, టిటిఎస్ లోని జడ్.పి.హెచ్.ఎస్ హై స్కూల్ విద్యార్థులకు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా గోదావరిఖని ఏసీపీ రమేష్ మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు



ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఆలాగే యువత డ్రగ్స్ కి బానిస కాకుండా ఉండాలని, మరియు డ్రగ్స్ గురించి పలు సూచనలు చేయడం జరిగినది మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామగుండం సీఐ ప్రవీణ్ మరియు ఎన్టీపీసీ ఎస్సై ఉదయ్ మరియు షి టీం ఇంచార్జ్ ఏఎస్ఐ మల్లన్న మరియు సభ్యులు సురేష్, స్నేహలత, మరియు సీడీపీఓ అలేఖ్య పటేల్ మరియు సంధ్య,సఖి ఎల్ సి , సుమతి, ఎన్జీవో టీమ్ హెడ్ మాస్టర్ జయరాం, సూపెర్వైషర్ సరస్వతి, ప్రకృతి ఎన్జీవో ఇంచార్జి. కిరణ్‌ఉపాధ్యాయులు ,200 ల మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులతో ఆటో ఉద్యమాన్ని ఆపలేరు



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్)ఆటో పొలిటికల్ జాక్ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో, నాన్ పొలిటికల్ జాక్ కి సంబంధం లేకున్నా రాష్ట్రవ్యాప్తంగా జిల్లా అధ్యక్షులను, మండల నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని జాకు రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ అన్నారు. రవాణా శాఖ మంత్రి గౌరవనీయులు పోన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆర్టీసీ ఫ్రీ వల్ల ఆటో డ్రైవర్లకు ఎటువంటి నష్టం జరగడం లేదని మాట్లాడటాన్ని తప్పు పడుతున్నామని, 500 కొత్త ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేయడంలో అర్థం ఏంటని ప్రశ్నించారు.మా ఆటో ప్రయాణికులను అందరినీ అందులో ఎక్కించడమే దాని ఉద్దేశమని ఆర్టీసీ ఫ్రీ వల్ల ఆటోలో గిరాకి బస్సులలో ఎక్కడం వల్ల రద్దీ ఎక్కువగా మారిందని అందుకే 500 కొత్త ఆర్టీసీ బస్సులను కొనుగోలు చేయడంతో మా గిరాకి పడిపోయి ఆర్టీసీలో రద్దీ పెరిగిందనడానికి ఇదే సాక్ష్యం అని పేర్కొన్నారు. వెంటనే ఆటో కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి కాకుండా నెల నెలకే 12 వేల రూపాయలు ప్రతి ఆటో డ్రైవర్ కి ఇవ్వాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నిలరాపు రవి, బత్తుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్, పెద్దెల్లి తేజస్వి ప్రకాష్



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి (శుభోదయం న్యూస్) : స్థానిక 11వ డివిజన్ సంజయ్ నగర్, రైల్వే ట్రాక్ పక్కన ఈరోజు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ గారి సహకారంతో, టి యు ఎఫ్ ఐ డి సి నిధుల నుండి సిసి రోడ్డు పనులను స్థానిక కార్పొరేటర్ యూత్ కాంగ్రెస్ స్టేట్ జనరల్ సెక్రటరీ తేజస్వి ప్రకాష్ కొబ్బరికాయ కొట్టి రోడ్డు పనులను ప్రారంభించారు, ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి ఇక్కడి ప్రజలకు ఓపెన్ డ్రైనేజీ ఉండడం వలన రోడ్డు లేక చాలామంది ఇబ్బందులు పడి ఎంతోమంది ఈ డ్రైనేజీలో పడి గాయాలపాలు అయినారు గత సంవత్సరం కార్పొరేటర్ సహకారంతో ఓపెన్ డ్రైనేజీనీ అండర్ గ్రౌండ్గా చేయడం జరిగింది మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ గారి సహకారంతో, ఈ రోజు రోడ్డు పనులను పూర్తి చేయడం జరుగుతుంది అన్నారు, ఈ సందర్భంగా డివిజన్ ప్రజలు మాట్లాడుతూ మాకు ఎన్నో ఏళ్ల కలలు నెరవేర్చిన ఎమ్మెల్యే గారికి కార్పొరేటర్ కు ధన్యవాదాలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బస్తీ పెద్ద మనుషులు కేసరపు రాయపోషం ఈర్ల ఓదెలు, అడ్డూరి దుర్గయ్య, ఇనుగల రాజయ్య, తాండ్ర సారమ్మ, ఇందారపు దుర్గమ్మ, మంతెన నగేష్, కేసరపు శివాజీ, తాండ్ర సమ్మయ్య, రాజేశ్వరి పాల్గొన్నారు.

# బొడ్డవర చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీల్లో గంజాయి పట్టుకున్న ఎస్. కోట పోలీసులు

## ఒడిస్సా నుండి కేరళకు గంజాయి తరలిస్తూ పట్టుబడిన నిందితులు




విజయనగరం జిల్లా(శుభోదయం న్యూస్): ఎస్.కోట పోలీసు స్టేషను పరిధిలోని బొడ్డవర చెక్ పోస్టు వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేపట్టి, పక్కా సమాచారంతో 117.100 కిలోల గంజాయిని, బొలేరో వాహనంలో అక్రమ రవాణకు పాల్పడుతున్న ఇద్దరు వ్యక్తులను ఎస్.కోట పోలీసులు అరెస్టు చేసినట్లుగా జిల్లా పోలీసు కార్యాలయంలో డిసెంబరు 20న నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ వివరాలను వెల్లడించారు.వివరాల్లోకి వెళ్ళితే.. ఎస్.కోట పోలీసులకు వచ్చిన ఖచ్చితమైన సమాచారంతో ఎస్.కోట సిఐ వి.ఎన్.మూర్తి ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది డిసెంబరు 19న బొడ్డవర చెక్ పోస్టు వద్ద వాహన తనిఖీలు చేపట్టగా, ఒడిస్సా రాష్ట్రం నుండి ఇద్దరు వ్యక్తులు కేఎల్ 48జె 5309 బొలేరో వాహనంలో గంజాయిని కేరళ రాష్ట్రంకు తరలిస్తూ పట్టుబడారన్నారు. పట్టుబడిన ఇద్దరు నిందితులను విచారణ చేయగా కేరళ రాష్ట్రంకు చెందిన రామ్ అనే వ్యక్తి ఆదేశాలతో నిందితులు ముందుగా అరకు వచ్చి, అక్కడ వేరే వ్యక్తుల సహకారంతో ఒడిస్సా రాష్ట్రంకు వెళ్ళి, 117.100 కిలోల గంజాయిని కొనుగోలు చేసి, ఎవ్వరికీ అనుమానం రాకుండా వాహనం వెనుక భాగంను ఒక అరగా మార్పు చేసి, దానిలో గంజాయిని డంప్ చేసి, కేరళ రాష్ట్రంకు తరలిస్తుండగా పట్టుబడ్డారన్నారు. నిందితులు ఎ-2, ఎ-3 ఇరువురు కేరళ రాష్ట్రం త్రిశ్శూర్ జిల్లా చెర్పుకు చెందిన (ఎ-2) అన్సర్ పి.ఎ. అలియాస్ పడిక్కవిట్టి అన్సర్ (36 సం.లు) (ఎ-3) ఫిరోస్ కే.కే. (28 సం.లు) గా గుర్తించామని జిల్లా ఎస్పీ తెలిపారు. నిందితుల వద్ద నుండి 117.100 కిలోల గంజాయి, బొలేరో వాహనం, రెండు మొబైల్ ఫోన్లు, రూ.10,310/-ల నగదు సీజ్ చేసామన్నారు. పట్టుబడిన 117.100 కిలోల గంజాయి విలువ రూ. 5,85,500/-లు ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. విచారణలో ఈ కేసుతో కేరళ రాష్ట్రంకు చెందిన రామ్తో సహా మరో ఇద్దరికి సంబంధం ఉన్నట్లుగా గుర్తించామని, వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని జిల్లాఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.గంజాయి అక్రమ రవాణ నియంత్రణకు జిల్లాలో ఏర్పాటు చేసిన ఐదు చెక్ పోస్టులు నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్న కారణంగా ఇటీవల గంజాయి పట్టుకోగలుగుతున్నామని, చెక్ పోస్టుల్లో సిబ్బంది పని తీరు బాగుందన్నారు. గంజాయి పట్టుకోవడంలో సమర్ధవంతంగా పని చేసిన పోలీసు అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అభినందించారు.జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎస్. కోట సిఐ వి.నారాయణ మూర్తి, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి.ఆర్.కే.చౌదరి మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# వరుస తుఫానులతో అన్నదాతలకు అపార నష్టం



బుచ్చియ్యపేట మండలం రిపోర్టర్ జి.శ్రీను( శుభోదయం న్యూస్): మండలంలోని మబ్బులు ,చల్లగాలు, చిరుజల్లులతో రైతులకు పరుగులు పెడుతున్నారు. రాష్ట్రంలో వరస తుఫానులతో రైతన్నలు ఆందోళన చెందుతున్నారు. మండలం లో పలు గ్రామాలలో సగానికి సగం వరి కోతలు ఇప్పటికే పూర్తయ్యాయి .మిగిలిన కొంత మంది రైతులు వరి కోతలకు సిద్ధమవుతున్న సమయంలో తుఫాను వర్షాలు రావడంతో ఆవేదన చెందుతున్నారు. గ్రామాల్లో పండిన వరి చేలు నేలకు వరిగి చేను నేల పాలు అవుతుంది. మరికొన్నిచోట్ల వర్షం రాదన్న దేమాతో రైతులు వరి కోతలు కోశారు. బాగా పండిన వరి గింజలు నేలకు వదిలేసే పరిస్థితి నెలకొంది. రోజురోజుకు పెరుగుతున్న వర్షానికి అన్నదాతలు అపార నష్టం జరుగుతుంది.

# అంతర్జాతీయ స్కేటర్ జెస్సీరాజ్‌ను వరించిన కేంద్ర ప్రభుత్వ పురస్కారం

## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్-2025కు జెస్సీరాజ్ ఎంపిక






మంగళగిరి(శుభోదయం న్యూస్): అంతర్జాతీయ స్కేటింగ్ వేదికపై అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి ప్రపంచ క్రీడా ప్రముఖుల మన్ననలు పొందిన విజయవాడ క్రీడాకారిణి జెస్సీరాజ్‌ను ప్రతిష్టాత్మకమైన ప్రధానమంత్రి రాష్ట్రీ బాల పురస్కార్ 2025 వరించింది. 14 ఏళ్ల వయసులోనే అంతర్జాతీయ పతకం సాధించి ప్రపంచ క్రీడావనిపై మువ్వెన్నల జెండాను ఎగుర వేసిన జెస్సీని అత్యున్నత పురస్కారంతో భారత ప్రభుత్వం గౌరవించనుంది. ఈ నెల 26వ తేదీన ఢిల్లీలోని రాజ్‌భవన్‌లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనుంది. ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్‌ను ప్రతి ఏటా దేశంలోని 25 మంది చిన్నారులకు కేంద్రం అందిస్తుంది. వివిధ అంశాల్లో విభిన్న ప్రతిభ చూపిన చిన్నారులను జ్యూరీ పారదర్శకంగా ఈ పురస్కారానికి ఎంపిక చేస్తుంది. 2025 పురస్కారానికి సంబంధించిన జాబితాను ఈ నెల 17వ తేదీన కేంద్ర ప్రభుత్వ స్త్రీ, శిశుసంక్షేమ మంత్రిత్వ శాఖ ప్రకటించింది. క్రీడా విభాగంలో జెస్సీరాజ్ పేరును కేంద్ర ప్రస్తావించడం పట్ల సర్వత్రా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. విజయవాడ పటమటలోని ఎన్ఎస్ఎం స్కూల్‌లో జెస్సీరాజ్ ప్రస్తుతం తొమ్మిదో తరగతి చదువుతోంది.

### చిన్న వయసులోనే..:

ప్రస్తుతం 14 ఏళ్ల వయసున్న జెస్సీ రాజ్ తన తొమ్మిదో ఏట నుంచే స్కేటింగ్ శిక్షణ ప్రారంభించింది. చిన్న వయసులోనే స్కేటింగ్‌పై ఇష్టాన్ని పెంచుకుంది. ఈ విషయాన్ని ఆమె తల్లిదండ్రులు మాత్రపు రాధ, సురేష్ గమనించి అటుగానే జెస్సీరాజ్‌ను నడిపించారు. కోచ్ సింహాద్రి వద్ద స్కేటింగ్‌లో శిక్షణ ఇప్పించారు. ఆదిలో ఇబ్బందులు పడినా శిక్షణను వదల్లేదు. పడి లేచిన కెరటంలా కేవలం ఐదేళ్లలోనే ప్రపంచ స్కేటర్ల చూపును తన వైపుకు తిప్పుకుంది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి నుంచి ఆసియా కప్, ప్రపంచ కప్ పోటీల్లో రాణిస్తూ దేశ క్రీడా ఖ్యాతిని ప్రపంచానికి చాటింది. ఇప్పటి వరకు 50 పతకాలను తన ఖాతాలో వేసుకుంది. ఈ ఏడాది న్యూజిలాండ్‌లో జరిగిన ప్రపంచ ఓషియానిక్ ఛాంపియన్‌షిప్‌లో తనకంటే పెద్ద వయసు వాళ్లతో తలపడింది. ఎట్టకేలకు ఇన్‌లైన్ ఫ్రీ స్కేటింగ్ విభాగంలో అద్భుతమైన ప్రదర్శన ఇచ్చి.. ప్రపంచ దేశాల క్రీడాకారులను వెనక్కి నెట్టి భారత దేశానికి బంగారు పతకాన్ని అందించింది.

### మంత్రి శ్రీ నారా లోకేష్ చొరవతో..:

ప్రపంచ పతకంతో రాష్ట్రానికి చేరుకున్న జెస్సీరాజ్‌ను రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా అభినందించారు. కూటమి ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తుందని, క్రీడాకారులకు సముచిత స్థానం కల్పిస్తుందని మంత్రి పేర్కొంటూ.. జెస్సీరాజ్‌ను ప్రోత్సహించారు. ఈ ఏడాది కేంద్ర బాల పురస్కార్‌కు జెస్సీని ఎంపిక చేయాలని కోరుతూ మంత్రి లోకేష్ కేంద్రానికి లేఖ రాశారు. మంత్రి లోకేష్ సిఫార్సులతో కేంద్ర ఈ అవార్డుకు ఎంపిక చేసినట్లు ఆమె తల్లిదండ్రులు రాధా, సురేష్ చెబుతున్నారు. తన కుమార్తెను కేంద్ర పురస్కారానికి సిఫారు చేసిన మంత్రి లోకేష్‌కు, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌కు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెబుతున్నారు.

### అభినందనల వెల్లువ:

కేంద్ర పురస్కారానికి ఎంపికైన జెస్సీరాజ్‌ను గుంటూరు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి, భారత రోలర్ స్కేటింగ్ సమాఖ్య కార్యదర్శి నరేష్‌శర్మ, ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్ సీఈవో భగీర్యద్, అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కార్యదర్శి థామస్‌చౌదరి, కోచ్ సింహాద్రి, ఏపీ ఆర్టిస్టిక్ స్కేటింగ్ చైర్మన్ ఆకుల పవన్‌కుమార్, ఎన్ఎస్ఎం స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాయప్పరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ బాలారెడ్డి అభినందనలు తెలిపారు.

# సీతయ్య పేట దుర్గా మల్లేశ్వరి అమ్మవారి ఆలయంలో చోరీ





బుచ్చయ్యపేట మండలం రిపోర్టర్ జి.శ్రీను (శుభోదయం న్యూస్): సీతియ్యపేట గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో శ్రీ దుర్గా మల్లేశ్వరి అమ్మవారి ఆలయంలో బంగారు ఆభరణాలు అపహరణకు గురయ్యాయి. ఆలయ కమిటీ వారు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అమ్మవారికి ఎప్పుడూ అలంకరించే ఉండే ఆభరణాలు ఉత్సవమూర్తులు కు అలంకరించిన మూడు జతలు మంగళ సూత్రాలు, అమ్మవారి మొక్కుపుడక, నత్తు ,చేంపాసీరాలు బంగారం ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు ఆపరిచిపోయారని తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఆలయ కమిటీ వారు ఫిర్యాదు చేయగా స్థానిక ఎస్సై శ్రీనివాసరావు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించి క్లూ టీమ్ ను రప్పించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ ఐ శ్రీనివాసరావు తెలిపారు.

# నకిలీ ఇళ్ల పట్టాలు తయారు చేస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి...

## సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న డిమాండ్...




విజయనగరం,జిల్లా ప్రతినిధి,బొద్దాన శ్రీనివాస్,(శుభోదయం న్యూస్): ఇందిరమ్మ కాలనీలో జరుగుతున్నటువంటి నకిలీ ఇళ్ల పట్టాల వ్యవహారం అలాగే ఈ నకిలీ పట్టాలు తయారు చేస్తున్న వ్యక్తులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సంబంధిత రెవెన్యూ శాఖ అధికారులను డిమాండ్ చేశారు శుక్రవారం పత్రిక ప్రకటనలో మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో గతంలో కొంతమంది రాజకీయ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకుని వారి ఇష్టానుసారంగా పెద్ద పెద్ద డూప్లెక్స్ ఇల్లు నిర్మించి లక్షలాది రూపాయలకు అమ్ముకున్నారని. నకిలీ ఇళ్లపట్టాలను పక్కా ఆధారాలతో ఎమ్మార్వో గారికి ఇచ్చినప్పటికీ ఇంతవరకు ఆ నకిలీ పట్టాలపై దర్యాప్తు జరగలేదని. దీనినే ఆసరాగా తీసుకుని కొంతమంది వ్యక్తులు దొంగ ఇల్లు పట్టాలను సృష్టించి ఇందిరమ్మ కాలనీలో ఉన్న ఖాళీ స్థలాలను ఆక్రములు చేసి అమ్ముకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ఈ కూటమి ప్రభుత్వం ఇందిరమ్మ కాలనీలోజరుగుతున్నటువంటి భూకబ్జాలు నకిలీ ఇళ్ల పట్టాల వ్యవహారంపై కఠినమైన చర్యలు తీసుకొని ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు స్థలాలు మంజూరు చేయాలని కోరారు.

# ప్రతి రైతు సమస్య, పరిష్కారం చేసిన్యాయం చేస్తాం




సిద్ధవటం మండల రిపోర్టర్ జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): మండల ఇన్చార్జ్ తహశీల్దార్, మాధవి లత. భూ సమస్యలపై,అర్జీ సమర్పించిన ప్రతి రైతు సమస్య పరిష్కారమే రెవిన్యూ సదస్సు కార్యక్రమం అని ఇంచార్జ్ మండలతాసిల్దార్ మాధవి లత అన్నారు. మండలంలోని, కనుమలోపల్లి, ఎంపీపీ స్కూల్ నందు శుక్రవారం రెవిన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తాసిల్దార్ మాధవి లత మాట్లాడుతూ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ఫిర్యాదు చేసిన ప్రతి రైతు సమస్య పరిష్కారం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో,ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తుందని ప్రతి ఒక్కరు సద్వి, సద్వినియోగం చేసుకోవాలని ఆమె రైతుకు సూచించారు ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్,సుదర్శన్, వి ఆర్ ఓ,శ్యాంబాబు సచివాలయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు,

# రైతుల సంక్షేమమే, ప్రభుత్వ లక్ష్యం



సిద్ధవటం మండల రిపోర్టర్ జాకీర్ హుస్సేన్ ( శుభోదయం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం, రైతుల పాడి పరిశ్రమకు అండగ ఉంటుందని రుజువైందని రాజంపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సుగవాసి బాలసుబ్రమణ్యం తెలియజేశారు. మండలంలోని మాధవరం,-1 గ్రామం, బంగారు పేటలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో గుండ్ల,పెద్ద సుబ్బరాయుడు,2,లక్షల,30, వేల రూపాయల నిర్మాణంతో గోకుల షెడ్డు నిర్మాణం నిర్మించారు శుక్రవారం నియోజకవర్గ ఇన్చార్జ్ బాలసుబ్రమణ్యం ప్రారంభోత్సవం చేశారు ఈ



సందర్భంగా ఆయ మాట్లాడుతూ,కూటమి ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రైతుల సంక్షేమమే ధ్యేయంగా పాడి రైతులకు అండగా, ఉంటుందని, గోవుల సంరక్షణకై నాగేంద్ర,రైతు నిర్దేశించిన కాలంలో నిర్మాణం పూర్తి చేశాడని గ్రామాల్లో ఉన్న పాడి రైతులు ఇటువంటి గోకుల షెడ్డు నిర్మాణానికి అర్హులైన వారికి అందరికీ అందిస్తామని పెన్నా నది నుండి మంచినీరు అందడం లేదని మహిళలు ఫిర్యాదు చేశారని,, చేనేత కార్మికుల సమస్యలపై పరిష్కారం చేసే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా అని అన్నారు కూటమినేతలు ఆయనకు గజమాలతో సత్కరించారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.

# గుర్రం మాల్యాద్రి కి శుభాకాంక్షలు తెదేపా అధికార ప్రతినిధి గోచిపాతల మోషే



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ - శ్రీకాంత్ (శుభోదయం న్యూస్): కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీలో ట్రబుల్ షూటర్ గా పేరుగాంచిన వలేటివారిపాలెం మండలం , నూకవరం గ్రామ నివాసి గుర్రం మాల్యాద్రి నెల్లూరు జిల్లా టెలికాం బోర్డు అడ్వైజరీ కమిటీ మెంబర్ గా నియమితులైన శుభసందర్భంగా కందుకూరు పట్టణం లోని గుర్రం మాల్యాద్రి పొగాకు కంపెనీ నందు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించిన అనంతరం శుభాకాంక్షలు తెలియజేసినట్లు నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే ఒక ప్రకటనలో తెలిపారు. గుర్రం మాల్యాద్రి కి టెలికాం బోర్డు అడ్వైజరీ కమిటీలో సభ్యులుగా అవకాశం కల్పించిన నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు. గుర్రం మాల్యాద్రి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో కందుకూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యదర్శులు దువ్వూరి రమేష్ చంద్ర , కసుకుర్తి నవరత్నం , ఉలవపాడు మండలం తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి గడ్డం నవీన్ , ఆలూరి ఆనంద్ , కందుకూరు నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు జడ రవీంద్ర బాబు తదితరులు ఉన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆర్.టి.ఐ జిల్లాఅధ్యక్షునిగావీరరఘు



ట్రగుంట(శుభోదయం న్యూస్): వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ రైట్ ఇన్ఫర్మేషన్ యాక్ట్ నెల్లూరుజిల్లాఅధ్యక్షునిగాఆపార్టీకేంద్రకమిటి బోగోలుమండల వైసిపికన్వీనర్ మద్ది బోయినవీరరఘును నియమించినట్లుశుక్రవారం ఆయనఒకప్రకటనలోతెలిపారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గంవైసీపీ ఇంచార్జ్ రామిరెడ్డిప్రతాప్ కుమార్ రెడ్డి, జిల్లాఅధ్యక్షుడుకాకానిగోవర్ధనరెడ్డి సిఫారసుమేరకుమాజీముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనను ఈపదవికినేరుగాఎంపిక చేశారని, పార్టీఅధికారంలో ఉన్నప్పుడుఎవరైనాపనిచేస్తారని, ప్రతిపక్షంలోఉన్నప్పుడేనాయకుని సమర్ధతవెలుగులోనికివస్తుందని, తనమీదనమ్మకంతో తనకుఈ పదవిరావడానికి కృషిచేసిన పెద్దలందరికీ పేరుపేరునా ధన్యవాదాలుతెలియజేస్తున్నాన న్నాడు. పార్టీతనపైవుంచిననమ్మ కాన్నివమ్ముచేయకుండా,పదవికి వన్నెతెచ్చేలాపనిచేస్తానన్నాడు.

## డ్రైవర్లు కు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సును నిర్వహించిన రవాణా శాఖ అధికారి టి వి ఎన్ లక్ష్మీ



కందుకూరు, అర్సీ ఇంచార్జ్ – శ్రీకాంత్ (శుభోదయం న్యూస్):కందుకూరు రవాణా శాఖ అధికారి వారి కార్యాలయంలో శుక్రవారం స్కూల్ మరియు కాలేజీ బస్సు డ్రైవర్లకు మరియు ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో భాగంగా ప్రాంతీయ రవాణా శాఖ



అధికారి టి వి ఎన్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి ఒక్క స్కూల్ బస్ డ్రైవర్ మరియు ఆటో డ్రైవరు రోడ్ సేఫ్టీ రూల్స్ ను తప్పనిసరిగా తూచా తప్పకుండా పాటించాలని ముఖ్యంగా స్కూల్ బస్సు డ్రైవర్లు వెహికల్ స్టార్ట్ చేసేటప్పుడు చుట్టుపక్కల చూసి జాగ్రత్త వహించి ముందుకు వెళ్లాలని అదేవిధంగా ఓవర్ స్పీడ్ వెళ్లకుండా మరియు సెల్ఫోన్ డ్రైవింగ్ చేస్తూ డ్రైవింగ్ చేయకూడదని తెలియజేశారు. ముఖ్యంగా 60 సంవత్సరములు దాటిన డ్రైవర్ సోదరులు స్వచ్ఛందంగా స్కూల్ బస్సులు నడుపుకుండా ఉండాలని తెలియజేశారు. ముఖ్యంగా మీ మీద మీ కుటుంబం ఆధారపడి ఉంటారు మీ నిర్లక్ష్యంతో కుటుంబాన్ని రోడ్డున పడవెయ్యద్దని మీ నిర్లక్ష్యమే యముడికి ఆయుధం కనుక ప్రతి ఒక్క డ్రైవర్ సోదరులు ట్రాఫిక్ నియమ నిబంధనలను పాటిస్తూ రోడ్డు ప్రమాదాలు బారిన పడకుండా ఉండగలరని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా మోటార్ వాహనముల తనిఖీ అధికారి శ్రీ చెన్నూరి రాంబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండాలని ఉంటారని అదేవిధంగా స్కూల్ బస్సు నడుపు డ్రైవర్లు మరియు బస్సు నందు అటెండెంట్ ఉండి స్కూల్ పిల్లలు వాహనము ఎక్కినప్పుడు దిగునప్పుడు ముందు వెనక గమనిస్తూ ఎవరూ లేరని గమనించుకున్న తర్వాత వాహనమును ముందుకు వెళ్లేలా చూసుకోవాలని తెలియజేశారు. అదేవిధంగా స్కూల్ బస్సు నడుపు డ్రైవర్లు యూనిఫామ్ కూడా ధరించి డ్రైవ్ చేయాలని ముఖ్యంగా స్కూల్ పిల్లలు తీసుకొని వచ్చి మరల తిరిగి వారి యొక్క గమ్యస్థానము నకు చేర్చు బాధ్యతవహిస్తున్నారు కాబట్టి అతి జాగ్రత్తతో వాహనమును నడుపుతూ వారిని సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చాలని ఎవరైతే బాధ్యతారాహిత్యం గా వాహనం నడిపిన అట్టి వారిపై చర్యలు తీసుకోబడునని తెలియజేశారు.

## పల్లెల్లో ప్రగతి బాటలు - జోరుగా సీసీ రోడ్ల నిర్మాణాలు



రెంటచింతల, మండల రిపోర్టర్– శ్రీనివాసరావు ( శుభోదయం న్యూస్) : గత ఐదేళ్ల జగన్ పాలనలో గ్రామీణ రహదారులు అస్తవ్యస్తంగా మారి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పల్లె ప్రగతి పై నిర్లక్ష్యం వహించి పంచాయతీలకు వచ్చిన నిధులను గత ప్రభుత్వం దారి మళ్లించి రహదారులపై ప్రత్యేక దృష్టి పెట్టకపోవడంతో గ్రామీణ రహదారులు గుంతలతో అధ్వానంగా మారాయి. ప్రధాన రహదారులు సైతం గుంతల మయం కావడంతో కనీసం ప్రయాణం చేయడానికి వీలు లేని పరిస్థితి గతంలో నెలకొంది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పల్లెల ప్రగతిపై ప్రత్యేక దృష్టి సారించి అధికారంలోకి వచ్చిన ఏడు నెలల కాలంలోనే పంచాయతీల అభివృద్ధి కోసం పలుమార్లు నిధులు విడుదల చేసి గ్రామాభివృద్ధికి బాటలు వేసింది. అందులో భాగంగానే ఉపాధి హామీ నిధులతో సీసీ రహదారులు, ఇతర మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక చర్యలు చేపట్టింది. మండల కేంద్రమైన రెంటచింతలలోని రెండు పవిత్ర దేవాలయాల నడుమ ఉన్న రహదారి ఎన్నో ఏళ్లుగా దుర్గంధమయమై జనం నడవలేని పరిస్థితి. ఇప్పుడు ప్రభుత్వం ఉపాధి హామీ కింద రూ.10 లక్షలు నిధులు కేటాయించడంతో సీసీ రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. మండల పరిధిలో ప్రజా ప్రతినిధులు, అధికారులు ముందస్తు ప్రణాళిక మేరకు సీసీ రోడ్ల నిర్మాణం కొనసాగుతోంది. ఉపాధి హామీ నిధులతో నిర్మాణం చేపట్టిన సీసీ రోడ్లు రానున్న సంక్రాంతి నాటికి పూర్తిగానున్నాయి.

## యువతి అదృశ్యం



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : యువతి అదృశ్యమైన సంఘటన రెంటచింతల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని మంచికల్లు గ్రామానికి చెందిన ఆరే పిచ్చయ్యకు తెలంగాణ రాష్ట్రం దామరచర్ల మండలం వాడపల్లి గ్రామానికి చెందిన సునీత(19)తో గత నాలుగు నెలల క్రితం వివాహం జరిగింది. బ్యాంకు పనుల నిమిత్తం ఈనెల 18వ తేదీన రెంటచింతల వెళ్ళి తిరిగి వస్తానని ఇంటి వారికి చెప్పి బయలుదేరిన సునీత ఆ తర్వాత ఆచూకీ లేకుండా పోయింది. నేటి వరకు యువతి జాడ తెలియకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది ఆమె తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. యువతి తల్లి పిల్లి నాగమణి స్థానిక పోలీస్ స్టేషన్లో యువతి అదృశ్యంపై ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాలువలో పడి గల్లంతైన విద్యార్థి.. శవమై తేలాడు



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : ఈతకి వెళ్లి కాలువలో పడి గల్లంతైన విద్యార్థి శుక్రవారం శవమై తేలాడు. మండలంలోని జెట్టిపాలెం గ్రామానికి చెందిన తాటిమళ్ళ కోటేశ్వరరావు(14) రెంటచింతల లోని బాల వికాస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. ఈనెల 18వ తేదీన మాచర్ల సమీపంలో నివాసముంటున్న వాళ్ళ అమ్మమ్మ ఇంటికి వెళ్లాడు. సమీపంలోని బొంబాయి కంపెనీ కాలువ వద్దకు ఈతకు వెళ్లిన విద్యార్థి నీటమునిగి ప్రవాహ ఉధృతిలో గల్లంతయ్యాడు. కుటుంబ సభ్యులు విద్యార్థి జాడ కొరకు గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం రిజర్వాయర్ లో విద్యార్థి మృతదేహం లభ్యమైంది. శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని మాచర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థి దుర్మరణానికి స్కూల్ యాజమాన్యం సంతాపం వ్యక్తం చేసి సెలవు ప్రకటించారు.

## ఏసుక్రీస్తు మానవాళికి ఆదర్శప్రాయుడు




రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : సమాజాన్ని సక్రమమైన మార్గంలో నడిపించడానికి భువిపై ప్రభవించిన ఏసుక్రీస్తు మానవాళికి ఆదర్శ ప్రాయుడని రెవ దాసరి కోటేశ్వరరావు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా డి ఎం హెచ్ ఓ రవికుమార్, డిప్యూటీ డిఎంహెచ్ లో హనుమా నాయక్, వైద్యాధికారులు కృష్ణారెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, హేమ, రమాదేవి తదితరులు సిబ్బందితో కలిసి కేకు కోసి ఉద్యోగులందరికీ అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వైద్యాధికారి కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీస్తు దీవెనలతో అందరూ ఆయురారోగ్యాలతో సుఖంగా జీవించాలని, కుల మతాలకతీతంగా మెలగాలని ఆకాంక్షించారు. అనంతరం పాస్టర్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ఏసు ప్రభువు లోకాన్ని ఉద్ధరించడానికి అవతరించారని, క్రీస్తు జన్మదినం అందరికీ పవిత్రమని పేర్కొన్నారు. అందరూ క్షమాగుణం, సేవా భావం, మానవత్వం కలిగి ఉండి క్రీస్తు మార్గంలో జీవించాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో వైద్యులు గీతాంజలి, సురేఖ, మురళీకృష్ణ, రవి రత్నాకర్, స్థానిక వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి టిడిపి ధ్యేయం. పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం కుమార్....





తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): గ్రామాల అభివృద్ధి టిడిపి ధ్యేయమని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పగిడి రాయిలో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పత్తికొండ ఎమ్మెల్యే కె.ఈ శ్యామ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామాల్లో అభివృద్ధి పనులకు కంకణం కట్టుకున్నారన్నారు. ప్రతి గ్రామంలో పల్లె పండగ సందర్భంగా మంజూరు అయిన నిధులతో గ్రామాలలో సిమెంట్ రోడ్లు వేయడం జరిగిందన్నారు. పల్లెలు ప్రశాంతంగా ఉండాలని ఉద్దేశంతో ప్రతి గ్రామంలో సిమెంటు రోడ్లను వేయడం జరుగుతుందన్నారు. పత్తికొండ నియోజకవర్గం లోని పత్తికొండ,తుగ్గలి,మద్దికేర, కృష్ణగిరి,వెల్దుర్తి తదితరం మండలాల్లో సిమెంట్ రోడ్లు వేయించామన్నారు. ఈ కార్యక్రమంలో శాలివాహన ఫెడరేషన్ మాజీ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, టిడిపి నాయకులు ఈశ్వర రెడ్డి, తిమ్మయ్య చౌదరి, బీసీ వెంకటస్వామి, బాలన్న,టిడిపి మండల కమిటీ అధ్యక్షులు తిరుపాల్ నాయుడు, శివ రాముడు, ప్రభాకర్ రెడ్డి,నక్కల రమేష్,డీలర్ సుంకన్న, డీలర్ రంగస్వామి, నక్కల దామోదర్ పంచాయతీరాజ్ ఇంజనీర్లు, వివిధ గ్రామాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం గోకుల షెడ్డులు ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపిడి పక్కిరప్ప,క్లస్టర్ టి ఏ ఎంకప్ప,రత్నం, ఏ పి ఓ హేమ చందర్, ఈసీ ప్రదీప్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్ అసిస్టెంట్ రాముడు, సీనియర్ మేటి మహేశ్వర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ సమస్యలను పరిష్కరిస్తాం తహసిల్దార్ కే. రమాదేవి



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): గ్రామీణ ప్రాంతాలలోనే రైతులకు సంబంధించిన భూ సమస్యలను పరిష్కరిస్తామని తహసిల్దార్ కే రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జొన్నగిరి గ్రామంలో విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ కాశి రంగస్వామి, అనంత స్వరూప్ ఆధ్వర్యంలో రెవెన్యూ గ్రామసభ సర్పంచ్ ఓబులేసు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కే .రమాదేవి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోనే రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామస్థాయిలో రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎవరైనా తమ భూ సమస్యలు అర్జీ రూపంలో తెలియజేస్తే ఆ సమస్యలను తమ పరిధిలో ఉంటే పరిష్కరిస్తామని లేకపోతే అందుకు సంబంధించిన ఎండార్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. కావున రైతులు ఏవైనా భూ సమస్యలు ఉంటే తమకు తెలియజేయాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా చిన్న జొన్నగిరి కి చెందిన పగడాల ఆంజనేయులు తమ భూ సమస్యలను తహసిల్దార్ కు వివరించారు భూముల సర్వే నెంబరు ఆన్లైన్లో తప్పుగా ఉన్నాయని వాటిని సరిచేయాలని తెలిపారు అలాగే రాంపురం జొన్నగిరి రాంపురం కొట్టాల దేశాయి తండా చిన్నజొన్నగిరి గ్రామాల కు చెందిన రైతులు తమ సమస్యలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సుధాకర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లక్ష్మణ్, టిడిపి నాయకులు సంఘాల బాలన్న, మిద్దె వెంకటేష్, చిన్న జొన్నగిరి నాగరాజ్ ,విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు....




తుగ్గలి, రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ): ప్రకృతి వ్యవసాయంపై జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుగ్గలి లో శుక్రవారం విద్యార్థినీ విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల యాంకర్ లింగప్ప మాట్లాడుతూ ఈరోజుల్లో మనం పండించే పంటలపై విషపూరితమైన రసాయనాలు ఎక్కువగా వాడటం వల్ల పాలు తాగే పసిపిల్లల నుంచి అనారోగ్యం పాలవుతున్నారని భావితరాలకు భూమి కూడా విషతుల్యమవుతుందని ఇలాగే రసాయనాలు వాడుకుంటూ పోతే కాలక్రమమైన మనిషి మనుగడ కూడా లేకుండా పోయే అవకాశం ఉందని ఆయన తమ ఆందోళనను వ్యక్తం చేశారు.ఇప్పటికే కొన్ని పక్షి జాతులు అంతరించి పోయాయని కాబట్టి మన యొక్క ఆరోగ్యం, ప్రకృతిని పరిరక్షించడం భావి భారత పౌరులుగా మీపై ఉందని చిన్నతనం నుంచే సేంద్రియ వ్యవసాయంపై అవగాహన కలిగి విషపూరిత రసాయనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు ఆయన తెలియజేశారు. అదేవిదంగా జీవామృతం తయారీ డెమో చూపించడం జరిగింది.ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, వ్యాయామ మాస్టర్ , స్కూల్ టీచర్లు,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైయస్సార్ పార్టీ వాలంటర్ జిల్లా అధ్యక్షులుగా ఆర్.హనుమంతు.. ఉత్తర్వులు జారీ చేసిన వైసిపి....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): కర్నూలు జిల్లా వైసీపీ వాలంటర్ జిల్లా అధ్యక్షులుగా తుగ్గలి మండలం శభాష్ పురం గ్రామానికి చెందిన మాజీ సచివాలయ కన్వీనర్ ఆర్ హనుమంతును నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర పార్టీ నుండి జిల్లా పార్టీ ద్వారా అధికార ఉత్తర్వులు జారీ చేసినట్లు వైసిపి జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి శుక్రవారం విలేకరులకు తెలిపారు. తుగ్గలి మండలం శభాష్ పురం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆర్.హనుమంతు భార్య రామాంజనమ్మ ప్రస్తుతం ఎంపీటీసీగా, తన బంధువు గూటపల్లి రవి భార్య సర్పంచ్ పుష్పావతి శభాష్ పురం పంచాయతీ సర్పంచిగా కొనసాగుతున్నారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆయన వర్గంలోనే సర్పంచ్, ఎంపీటీసీలు కొనసాగుతున్నారు. గత వైసిపి ప్రభుత్వంలో సచివాలయాల మండల కన్వీనర్ గా పార్టీ అధిష్టానం ఎంపిక చేసింది. అదే కోవలోనే వైసిపి రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు జిల్లా పార్టీ ఆయనను వైసిపి వాలంటర్ జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేశారు. ఈ ఎంపిక పట్ల వైసిపి నాయకులు, కార్యకర్తలు ఆయనకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి వాలంటరీ జిల్లా అధ్యక్షులు ఆర్ హనుమంతు మాట్లాడుతూ తమకు వచ్చిన పదవిని సద్వినియోగం చేసుకోవడం కాక పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

## సభాస్థలాన్ని పరిశీలిస్తున్న ఇన్చార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జీ ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలకు సంబంధించిన సభా స్థలాన్ని కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల



నారాయణ యాదవ్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా రేపు జరగనున్న కార్యక్రమాలపై చర్చించుకున్నారు 4000 మంది మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం దిగ్విజయంగా అందరి సహకారంతో జరుపుకోవాలని, నాయకులందరూ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు కటికల వెంకటరత్నం, గోవర్ధన్ రెడ్డి, ఆదినారాయణ రెడ్డి, గొబ్బెల్ల శ్రీను,ఏడుకొండలు రెడ్డి, రసూల్,ఏటీఆర్,ఆవుల భాస్కర్ రెడ్డి,మహేంద్ర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తూర్పు నాయుడుపాలెంలో జరిగిన గ్రామ రెవెన్యూ సదస్సు!




టంగుటూరు మండల రిపోర్టర్ :– వెంకటేశ్వర్లు టి (శుభోదయం న్యూస్) :– రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గ్రామ రెవెన్యూ సదస్సుల్లో భాగంగా టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం గ్రామంలోని పంచాయతీ కార్యాలయ ఆవరణంలో శుక్రవారం గ్రామ రెవెన్యూ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ కలెక్టర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి (సోషల్ వెల్ఫేర్) లక్ష్మా నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది. టంగుటూరు మండల తాసిల్దారు జి ఆంజనేయులు ఆధ్వర్యంలో వారి సిబ్బంది సంబంధిత అర్జీదారుల నుండి అర్జీలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ నందయ్య వారి రెవెన్యూ సిబ్బంది మరియు తూర్పు నాయుడుపాలెం గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ జరీనా, వీఆర్వో జి వినయ్ కుమార్, సర్వేయర్ పి శ్రీనివాసులు, డిజిటల్ అసిస్టెంట్ జి వేదిక, వెల్ఫేర్ బి సాయి లావణ్య మరియు నాయుడుపాలెం రెవిన్యూ పరిధిలోని రైతులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనడం, సంబంధిత రెవెన్యూ సమస్యలపై అర్జీలు సమర్పించడం జరిగింది.

# పామూరు మండల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఆకుపాటి



ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు ఎంపీడీవో బి సురేష్ అధ్యక్షతన, పామూరు ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ రెండవ ఎంపీటీసీ ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ పట్టణంలోని పలు సమస్యలను అధికారులకు వివరించారు. ముఖ్యంగా ప్రభుత్వ వైద్యశాల నందు ఎక్స్ రే సౌకర్యం కల్పించాలని, విరాట్ నగర్ నందు నీటి కొరతతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని వారి నీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆకుపాటి లేవనెత్తిన సమస్యలపై అధికారులు స్పందిస్తూ సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పామూరు మండలంలోని వివిధ శాఖల అధికారులు , ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు



## 80 శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ

## వనమా రవికుమార్ చంద్ర మధుసూదనరావు ముజ్జే లక్ష్మీనారాయణ



ప్రకాశం జిల్లా బ్యూరో –చంద్ర (శుభోదయం న్యూస్): ఫెంగల్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాల వలన వరికుంటపాడు మండలంలో దెబ్బతిన్న శనగ పంట రైతులకు 80 శాతం సబ్సిడీపై ప్రభుత్వం విత్తనాలను మంజూరు చేయడం జరిగినది అని మండల వ్యవసాయ అధికారి వనమా రవికుమార్, టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, తెలుగు యువత మండల అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, కృష్ణంరాజు పల్లి సర్పంచ్ వెంకటనారాయణ లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9,400 విలువచేసే క్వింట





శనగ విత్తనాలను 80% సబ్సిడీపై కేవలం 1880 రూపాయలకు విరువూరు రైతు సేవ కేంద్రం నందు శుక్రవారం రైతులకు పంపిణీ చేయడం జరిగినది అని వారు తెలిపారు. మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ద్వారా జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు ముజే లక్ష్మీనారాయణ, కృష్ణంరాజు పల్లి సర్పంచ్ వెంకటనారాయణ, మాలెం హాజరత్ రెడ్డి, ఆలేటి భాను కుమార్, మామిళ్ళపల్లి తిరుపతిరెడ్డి, దొనపాటి రవి,వ్యవసాయ సహాయకులు శారద, చంద్రశేఖర్, శ్రీకాంత్, ఆదిత్య, పవన్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

# 80 శాతం సబ్సిడీపై శనగ విత్తనాలు పంపిణీ చేయడం అభినందనీయం

## పందిటి వెంకటనారాయణ, సర్పంచ్ కృష్ణంరాజు పల్లి



ప్రకాశం జిల్లా బ్యూరో – చంద్ర (శుభోదయం న్యూస్): ఫెంగల్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాల వలన వరికుంటపాడు మండలంలో దెబ్బతిన్న శనగ పంట రైతులకు 80 శాతం సబ్సిడీపై ప్రభుత్వం విత్తనాలను అందజేయడం శుభపరిణామం అని



కృష్ణంరాజు పల్లి సర్పంచ్ వెంకటనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9,400 విలువచేసే క్వింట శనగ విత్తనాలను 80% సబ్సిడీపై కేవలం 1880 రూపాయలకు విరువూరు రైతు సేవ కేంద్రం నందు శుక్రవారం రైతులకు పంపిణీ చేయడం జరిగినది అని తెలిపారు. మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ద్వారా జరిగిన ఈ పంపిణీ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, కృష్ణంరాజు పల్లి సర్పంచ్ వెంకటనారాయణ, మాలెం హాజరత్ రెడ్డి, ఆలేటి భాను కుమార్, మామిళ్ళపల్లి తిరుపతిరెడ్డి, దొనపాటి రవి,వ్యవసాయ సహాయకులు శారద, చంద్రశేఖర్, శ్రీకాంత్, ఆదిత్య, పవన్ మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఏసుప్రభు చూపిన ప్రేమ, సేవ, క్షమించే గుణం మార్గంలో....

### నర్సింగ్ వృత్తిలో ఉన్న విద్యార్థులు వైద్య సేవ రంగంలో ముందుకెళ్లాలి

### : డాక్టర్ తాడివలస దేవరాజు




చీరాల, (శుభోదయం న్యూస్): చీరాల దండు బాటలో ఉన్నటువంటి చీరాల నర్సింగ్ ఆఫ్ కాలేజ్ నందు నిర్వహించినటువంటి సెమీ క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్నా కాలేజ్ యాజమాన్యం ఎండి చవ్వా దుర్గా రెడ్డి, చవ్వ ప్రదీప్ రెడ్డి మరియు శ్రీ కామాక్షి కేర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ తాడివాలస దేవరాజు . ఈ కార్యక్రమంలో క్యాండిల్ సర్వీస్ మరియు కేక్ కట్ చేసి




అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్క నర్సింగ్ విద్యార్థి కూడా రోగులకు ఏసుప్రభు ఆచరించిన విధంగా రోగులకు సేవ చేస్తూ రోగుల ప్రేమని అందిపుచ్చుకుంటూ వారికి సేవ చేస్తూ వైద్యరంగంలో ముందుకు వెళ్లాలని తెలిపారు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ దివ్య ,పాస్టర్ నెహెమియ, అవుల కల్యాణి మరియు అధ్యాపకులు మరియు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.



# భాష్యం పాఠశాలకు నోటీసులు..!



సింగరాయకొండ మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):– భాష్యం పాఠశాలకు సంబంధించిన స్కూల్ బస్సు అదుపు తప్పి పంట కాలువలోకి దూసుకెళ్లిన సంఘటన తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ ఘటన నేపథ్యంలో పాఠశాల యాజమాన్యం జవాబుదారీతనం తీసుకోవాలని, పాఠశాల యాజమాన్యానికి సంబంధించి నోటీసులు జారీ చేసినట్లు మండల విద్యాధికారి (%వీజూ%) శ్రీనివాసులు తెలిపారు.

### నోటీసుల వివరాలు:

శ్రీనివాసులు భాష్యం పాఠశాల అధికారులను కలిసి నోటీసులను అందజేశారు. ఈ నోటీసుల్లో, స్కూల్ బస్సుల నిర్వహణ, ఫిట్‌నెస్ పత్రాలు, డ్రైవర్ లైసెన్స్ తదితర అంశాలకు సంబంధించి పాఠశాల యాజమాన్యం పూర్తి సమాచారం అందించాల్సిందిగా ఆదేశించారు.

### స్థానికుల స్పందన:

ఈ సంఘటన స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది. తల్లిదండ్రులు, సామాజిక వర్గాలు పాఠశాల యాజమాన్యంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల భద్రతకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### పాఠశాల యాజమాన్యం నుంచి వివరణ:

అందజేసిన నోటీసుల ప్రకారం, పాఠశాల యాజమాన్యం వెంటనే పూర్తి వివరాలతో వివరణ ఇవ్వాల్సి ఉంటుంది. కాలం చెల్లిన వాహనాలను ఉపయోగించడం, డ్రైవర్ అప్రామాణికత వంటి అంశాలు తేలికగా తీసుకోవడం విద్యార్థుల భద్రతకు చాలా ప్రమాదకరమన్న అధికారులు.

# పాత సింగరాయకొండలో రెవెన్యూ సదస్సుకు హాజరైన జాయింట్ కలెక్టర్..!



సింగరాయకొండ, మండల రిపోర్టర్ – పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):– ప్రకాశం జిల్లాలోని పాత సింగరాయకొండ గ్రామంలోని గొల్లపాలెం వద్ద నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ గోపాల్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై గ్రామస్తుల సమస్యలను స్వయంగా పరిష్కరించే ప్రయత్నం చేశారు.గ్రామ సభలో గ్రామస్తుల నుంచి డొంకలు, చెరువుల అక్రమాలను సంబంధించి పలువురు ఫిర్యాదులు అందజేశారు. ఈ సమస్యలను గమనించిన జాయింట్ కలెక్టర్, అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా స్వీకరించి, వాటిపై తగిన విచారణ చేయడానికి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సదస్సులో తహసీల్దార్ టీ . రవి, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్, ఎండోమెంట్ కార్యాలయ ఈఓ, వీఆర్వో లు పాల్గొన్నారు. నాయకులు మించాల బ్రహ్మయ్య, బ్రహ్మేశ్వరరావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజల సమస్యలను అధికారుల ముందు ఉంచారు.గ్రామస్తులు తమ సమస్యలపై వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని కోరుతూ, జాయింట్ కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రకాశం జిల్లా జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్టుకు దుస్తులు బహూకరణ



సింగరాయకొండ మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):– ప్రకాశం జిల్లా జూనియర్ బాల బాలికల కబడ్డీ జట్టుకు దుస్తులు పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన జిల్లా కబడ్డీ జూనియర్ బాలికల జట్టుకు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చీఫ్ ప్యాట్రన్ డాక్టర్ నల్లూరి సుబ్బారావు దుస్తులను బహకరించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ యన్. చంద్రమోహన్ రెడ్డి అధ్యక్షులు కుర్రా భాస్కర రావు ఉపాధ్యక్షులు సిరిగిరి రంగారావు , ఈదర సురేష్ బాబు ,(చిన్నారి) ,జి. శ్రీనివాసరావు జాయింట్ సెక్రెటరీ పిల్లి హజరత్తయ్య కమిటీ సభ్యులు శ్రీ లక్ష్మీ పాల్గొన్నారు .ఎంపికైన క్రీడాకారిణులు తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం లో 22/12/24 నుండి 25/12/24 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నారు

### ఎంపికైన జట్టు వివరాలు:-

వి.అర్చన,కె.భూమిక,కె.నందిని,కె.విజయలక్ష్మి, కె.త్రిగుణ,కె.సిపోరా,వి.ధనలక్ష్మి( పాకల)కె.నిరీష (కరేడు) కె.గాయత్రి (వేటపాలెం) డి.హాసన్ బీ (మార్కాపూర్) డి.జోష్ణప్రియ (వై.డి.పాడు ) ఎ.సాయి లత (చీమకుర్తి)

## విద్య ద్వారానే అభివృద్ధి:కార్డ్స్ సంస్థ డిడి తాళ్లూరి అమర్నాథ్



వేల్పుల చిన్న గురవయ్య, మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ ( శుభోదయం న్యూస్) విద్య ద్వారానే అభివృద్ధి జరుగుతుందని, పేద వర్గాలు విద్య ద్వారానే అభివృద్ధి చెందుతారని సామాజిక అసమానతలు రూపుమాపటానికి విద్య అవసరమని, దళితులు పేద వర్గాలవారి విద్యాభివృద్ధికి కార్డ్స్ సంస్థ కృషి చేస్తుందని కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ తాళ్లూరి అమర్నాథ్ అన్నారు.కార్డ్స్ సంస్థ పల్నాడు శాఖ దుర్గిలోని ఇందిరమ్మ కాలనీలో ఏర్పాటుచేసినబాలబాట డెవలప్మెంట్ ఆర్గనైజర్ల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.ఈకార్యక్రమానికిబాలబాట ఏసిఓ కుక్కమూడి ప్రమీల అధ్యక్ష వహించారు.దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు, రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ మాచర్ల ,వెల్దుర్తి,దుర్గి ప్రాంతాలలో విద్యకు దూరమైన పిల్లలకు కార్డ్స్ సంస్థ విద్యనందించి వాళ్లను గురుకుల పాఠశాలలో చేర్చే విధంగా కృషి చేయటం ప్రశంసనీయం అని కార్డ్స్ సంస్థ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. బాలబాట డిఓలంతా ఉన్నత చదువులు చదువుకొని సమాజానికి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని, నేటి బాలలే రేపటి భావి తరాల పౌరులని సమసమాజ స్థాపనకు కృషి చేయాలి అన్నారు.కలిమెల సైమన్ మాట్లాడుతూ విద్యార్థి స్థాయిలో ఉన్న బాలబాట డివోలంతా మంచిగా చదువుకొని తెలివితేటలను, జ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు.పాస్టర్ కుక్కమూడి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ బాలబాట డిఓ లందరికీ ముందుగా క్రిస్మస్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బాలబాట ఆర్సిఓలు పేరుపోగు ప్రసాదు, కుక్కమూడి ప్రమీల మాట్లాడారు. బాలబాట ప్రతిజ్ఞ ,బాలబాట నినాదం ,చైతన్య గేయాలు ఆలపించారు.బాలబాట 25 మంది డివోలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు.

## విజయవంతంగా నెహ్రూ నగర్ తండాలో మెగా వైద్య శిబిరం



వేల్పుల చిన్న గురవయ్య, మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ –( (శుభోదయం న్యూస్): వైద్య సదుపాయం లేని సుదూర ప్రాంతమైన నెహ్రూ నగర్ తండా గ్రామస్తుల అభ్యర్థన మేరకు రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల, ఆ గ్రామ నివాసి, రంగమ్మ హాస్పిటల్ నిర్వాహకులు డాక్టర్ మూడవత్ సౌమ్య భాయి,మూఢవత్ దశరథ్ చౌహాన్ సహకారంతో గురువారం రాత్రి నెహ్రూనగర్ తండా గ్రామంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. పల్నాడు జూనియర్ కాలేజ్ చైర్మన్ పటాన్ నాగుర్ వలి కన్వీనర్ గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో వినియోగించుకున్నారు.శిబిరానికి వచ్చిన రోగులకు వైద్యంతో పాటుగా ఉచితంగా సుమారు 50 వేల రూపాయలు విలువ చేసే మందులు పంపిణీ చేశారు.ఈ గ్రామానికి విచ్చేసి రోగులందరికీ వైద్య సహాయం చేయడం మాకు ఎంతో సంతోషాన్నిచ్చిందని సీనియర్ డాక్టర్,రోటరీ జిల్లా 3150 డిప్యూటీ గవర్నర్ కొండవీటి రామకోటయ్య అన్నారు.ఈ కార్యక్రమానికి సహకరించిన రోటరీ క్లబ్ సభ్యులు,రంగమ్మ హాస్పిటల్ వైద్య సిబ్బందికి ప్రెసిడెంట్ కొండవీటి కృష్ణకుమారి,సెక్రటరీ నిమ్మగడ్డ సురేఖ, అన్నపురెడ్డి లక్ష్మి, తుమ్మల రాధా మరియు జాగృతి మహిళా మండలి సభ్యులందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీ,దంత వైద్యులు కొండవీటి లలిత కిరణ్,సిద్ధు నాయక్,కుర్రి సుష్మా రెడ్డి,గ్రామ పెద్దలు మూడవత్ తావుర్యా నాయక్, రంగమ్మ బాయి, వైద్య శిబిరం ఏర్పాటు చేసి అందరికీ వైద్య సేవలు అందించినందుకు రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ రోటరీ క్లబ్ సభ్యులు శివ మెడికల్ రామ్మూర్తి,ఎల్ఐసి బిచ్చాలు నాయక్,మస్తాన్ వలి, కూనిశెట్టి పుల్లారావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సాంబశివరావు, ఆలేటి కోటేశ్వరరావు,కెసిపి వాసు, నాగార్జున రెడ్డి మరియు రోటరీ క్లబ్ సభ్యులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మాలకొండకు పాదయాత్ర గా బయలుదేరిన బజరంగ్ దళ్ సభ్యులు



ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర(శుభోదయం న్యూస్) :జనవరి 5వ తేదీన విజయవాడలో జరగబోయే హైందవ శంఖారావం కార్యక్రమం విజయవంతం కావాలని కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణానికి చెందిన పలువురు బజరంగ్ దళ్ సభ్యులు ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం వరకు పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా వారు శుభోదయం జిల్లా బ్యూరో చంద్ర తో మాట్లాడుతూ హైందవ శంఖారావం విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ చేయాలని వారు కోరారు. హైందవ శంఖారావం విజయవంతం కావాలని శనివారం లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బండి కిరణ్, మార్గం మనీ, జమకాల చిన్న ఓబులేసు, శీలం అవినాష్ రెడ్డి, పసుపులేటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు



## రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ కు అభినందనలు తెలిపిన..,

### రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు టి అశోక్ బాబు



టంగుటూరు మండల రిపోర్టర్ – వెంకటేశ్వర్లు టీ (శుభోదయం న్యూస్) :– రాష్ట్ర మాల కార్పొరేషన్ చైర్మన్ గా నూతనంగా నియమితులైన పెదపూడి విజయ్ కుమార్ కు దళిత రైట్స్ మరియు రాష్ట్ర మాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు తుల్లి బిల్లి అశోక్ బాబు శుక్రవారం ఆయనకు ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఒంగోలులో జరిగిన ఈ కార్యక్రమానికి సంతనూతలపాడు శాసనసభ్యులు బి ఎన్ విజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ డాక్టర్ పెదపూడి విజయ్ కుమార్ చిన్నతనం నుండి కటిక పేదరికంలో జీవితాన్ని గడిపారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో సెంట్రల్ యూనివర్సిటీలో (పీహెచ్డీ) చేసి అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షునిగా రోహిత్ వేముల ఉద్యమాన్ని దేశవ్యాప్తంగా తీసుకెళ్లారన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోరుకున్న 'పొలిటికల్ పవర్ ఇస్ మాస్టర్ కి' అన్న విధానానికి కట్టుబడి ముందుకు వెళ్లారన్నాని ఈ పరిణామం చాలా అభినందనీయం అన్నారు. రాజ్యాధికారంలో భాగస్వామ్యం అవడంలో భాగంగా ప్రస్తుత ప్రభుత్వంలో మాల కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులవడం చాలా సంతోషకరమన్నారు. ఇదిలా ఉండగా ఏ పార్టీలో ఉన్నప్పటికీ దళితులంతా సముచిత స్థానంలో ఉండి పదిమందికి సహాయం చేసే ఔదార్యం ఉండాలి అనేది తమ ఆకాంక్ష అని అశోక్ బాబు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీ క్రాంతి కుమార్ శ్రీకాంత్ రాజు మాల ఉద్యోగ సంఘాల నాయకులు మరియు అంబేద్కర్ యూత్ అసోసియేషన్ నాయకులు తదితరులు ఈ అభినందన సభా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## ఆంధ్ర ప్రదేశ్ బీసీ సంక్షేమశాఖ మంత్రిని కలిసిన దేవలూటి శంకర్



విజయవాడ, (శుభోదయం న్యూస్): విజయవాడలో గురువారం ఏపీ బీసీ ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బీసీ మంత్రివర్యులకు ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సన్మాన కార్యక్రమంలో రజక విద్యా సేవా సంక్షేమ సంఘం ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు దేవలూటి శంకర్ శ్రీమతి సవిత గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. మార్కాపురంలో పట్టణంలో బీసీ బాలికలకు వసతి గృహం కల్పించమని శంకర్ వినతిపత్రం మంత్రికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్స్ చైర్మన్ మాదాసు రంగనాయకులు, జె.శ్రీనివాసులు, ముత్తుకూరి చిరంజీవి,సుబ్బారావు, తోరటి శ్రీనివాసులు, కౌలూరి శ్రీనివాసులు, నీలాపు సురేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## రన్నింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్స్ సాధించిన ఎస్సై గోపి... ఎస్పీ చేతులమీదగా మెమంటోను అందుకున్న ఎస్సై..



తనకల్లు ,మండల రిపోర్టర్ – రవీంద్ర. (శుభోదయం న్యూస్ ) ఏడాదికి ఒకసారి జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో రన్నింగ్ పోటీలను నిర్వహించడం అనవాయితీ,ఈ ఏడాది పోలీసు శాఖ నిర్వహించిన పరుగు పందెం పోటీల్లో తనకల్లు ఎస్సై గోపి 100మీటర్స్ పందెంలో ఒక సిల్వర్ మెడల్, అదేవిధంగా 2.4 మీటర్స్ పందెంలో కూడా గెలుపొంది జిల్లా ఎస్పీ వి. రత్న చేతులమీదుగా శుక్రవారం మెమంటోను అందుకోవడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ పోలీసు శాఖ నిర్వహిస్తున్న పోటీలలో పాల్గొనడం ఎంతో ఆనందదాయకమని పోలీసులు సామర్థ్యానికి,మంచి ప్రతిభ కనబరచడానికి ఇలాంటి పోటీలు పెట్టడం వలన మంచి శుభపరిణామం అని నాకు అవార్డు అందించిన ఎస్పీ గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, నాకు విషెస్ తెలిపిన నాతోటి మిత్రులు, నా సహోదరులుకు మరియు మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని తెలిపారు.

# స్పందన లేని సర్వసభ్య సమావేశం పలు శాఖల అధికారులు డుమ్మా



ప్రకాశం జిల్లా బ్యూరో– చంద్ర (శుభోదయం న్యూస్) :కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం సమయపాలనకు వ్యతిరేకంగా తూతూ మంత్రంగా జరిగింది.ఉదయం 10.30 నిమిషాలకు జరగాల్సిన కార్యక్రమం ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు సమయానికి రాకపోవడంతో 11.30 నిమిషాలకు ప్రారంభమైంది.ఇక కార్యక్రమంలోకి వెళితే ఈ సమావేశానికి ఎంపీపీ గంగసాని లక్ష్మీ హుస్సేన్ రెడ్డి అధ్యక్షత వహించారు. వైద్యశాఖ విభాగం నుంచి డాక్టర్ రవళీ ప్రియాంక మాట్లాడుతూ... ప్రభుత్వ వైద్యశాల తరపున ప్రతి నెల 9వ తేదీ గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ తో పాటుగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేస్తున్నట్టుగా తెలిపారు.అనంతరం స్థానిక 2వ ప్రాదేశికం ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్ మాట్లాడుతూ పట్టణంలోని వైద్యశాలలో ఎక్సరే కేంద్రం లేదని, అలాగే మార్చురీ సదుపాయం కూడా వైద్యశాలలో లేకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.ఈ అంశంపై ఎంపీపీ స్పందిస్తూ..గతంలో ఈ సమస్యను ప్రజాప్రతినిధుల, ప్రభుత్వాధికారుల దృష్టికి తీసుకుని వెళ్ళగా పామూరు కనిగిరి మధ్య ఎక్కువ దూరం లేకపోవడంతో పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు ప్రత్యేకంగా మార్చురీ సదుపాయం అందుబాటులోకి తేవడం కుదరదని తేల్చి చెప్పినట్టుగా పేర్కొన్నారు.అలాగే మండలంలో వైద్యశాఖ అధికారులు ఏ కార్యక్రమం తలపెట్టినా ముందుగా స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారాన్ని ఇవ్వాలని ఆదేశించారు.అదే విధంగా ఈ సమావేశంలో రెవిన్యూ శాఖ పనితీరును బొట్లగూడూరు ఎంపీటీసీ పోలినేని శీను పలు ఆరోపణలు చేశారు, రెవిన్యూ శాఖ నుంచి తహశీల్దార్ నుంచి మొదలుకుని కింది స్థాయి ఉద్యోగుల వరకు ఏ ఒక్కరూ సమస్యలపై సరైన రీతిలో స్పందించడం లేదని తెలిపారు.అలాగే వ్యవసాయ శాఖ ప్రవర్తిస్తున్న విధానంపై ఎంపీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు, శాఖకు చెందిన అభివృద్ధి పనుల విషయంలో బిల్లులు పాస్ చేయించుకునేందుకు స్థానిక సర్పంచుల సంతకం ఖచ్చితంగా ఉండాలని,లేని పక్షంలో బిల్లులు పాస్ చేయడం కుదరదని ఎంపీపీ స్పష్టంగా తెలియజేశారు.హాజరుకాని అధికారులపై మండిపడ్డ ఎంపీపీ చివరిగా సమావేశానికి హాజరుకాని పశు సంవర్ధక, విద్యాశాఖ, రెవిన్యూ శాఖలతో పాటుగా పలు శాఖలకు మెమోస్ జారీ చేయమని ఎంపీపీ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బి.సురేష్, వైస్ ఎంపీపీ గంధం ఏసురత్నం, సర్పంచులు దారపనేని కొండబాబు, రాధాకృష్ణ, ఎంపీటీసీలు గట్లా శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



శుభోదయం

సంపాదకీయం

## జమిలిపై కమలనాథుల వ్యూహం

## (విశ్లేషణ)

జమిలి ఎన్నికలపై తన లక్ష్యసాధన దిశగా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ తొలి అడుగు వేసింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక'కు సంబంధించిన **129**వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు అనుమతి సాధించడం ద్వారా చట్టపరమైన ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. ఇది బిజెపి పదేళ్ల కల. గత రెండు దఫాలు పూర్తి మెజారిటీ సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కమలనాథులు ఈసారి మెజారిటీ మార్కును దాటలేక, భాగస్వామ్యపక్షాల మద్దతుతో సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసి వచ్చింది. అయినా జమిలి ఎన్నికలపై దూకుడును తగ్గించకపోవడం ఆశ్చర్యకరం. బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే విషయమై లోక్‌సభలో వాడివేడి చర్చ జరిగింది. జమిలి ఎన్నికల అమలు కోసం ఉద్దేశించిన బిల్లులు రాజ్యాంగ మౌలిక స్వభావంపై దాడి చేస్తున్నాయంటూ విపక్షాలు విరుచుకుపడగా, అబ్బే అలాంటిదేమీ లేదంటూ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘావాల్ నమ్మబలికారు. జమిలి ఎన్నికల వల్ల రాజ్యాంగ మూల స్వరూపానికి గానీ, సమాఖ్య వ్యవస్థకు గానీ భంగం వాటిల్లదన్నారు. ఈ క్రమంలో విపక్ష సభ్యులు లేవనెత్తిన సందేహాలను ఆయన నివృత్తి చేస్తే బాగుండేది కానీ, కీలకమైన ప్రశ్నలకు సమాధానం దాటవేయడాన్ని బట్టి, బిల్లును ఎలాగైనా గట్టెక్కించడమే కమలనాథుల ఉద్దేశంగా కనిపిస్తోంది. 'కేంద్ర ప్రభుత్వం పడిపోతే రాష్ట్రప్రభుత్వం కూడా ఎందుకు పడిపోవాలి?, ప్రభుత్వం ఎన్నేళ్లు ఉండాలనే అధికారాన్ని ప్రజల చేతిలోంచి తప్పించి, ఎన్నికల సంఘానికి కట్టబెట్టడం సబబేనా?' అంటూ విపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలు ఆలోచించదగినవే. సామదానభేదోపాయాలను ప్రయోగించి తాము అనుకున్నది సాధించుకోవడం బిజెపి పెద్దలకు వెన్నతో పెట్టిన విద్య. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే సభలో మూడింట రెండొంతుల మంది ఆమోదం తప్పనిసరన్న సంగతి కేంద్రంలోని పెద్దలకు తెలియదనుకోవడం అవివేకం. లోక్‌సభలో జమిలి బిల్లుల ప్రవేశానికి తీర్మానం ప్రవేశపెట్టడం వెనుక వారి వ్యూహం వేరు. బిల్లులను సభలో ప్రవేశపెట్టేందుకు సాధారణ మెజారిటీ సరిపోతుంది. అందుకు మార్గాన్ని సుగమం చేసుకున్నారు. బిల్లులను సంయుక్త పార్లమెంటరీ సంఘానికి పంపించాలంటూ విపక్షాలు డిమాండ్ చేస్తాయన్నదీ కమలనాథులు ముందుగా ఉహించినదే. అందుకనే, అడిగినదే తడవు సరేనంటూ అధికారపక్షం తలూపింది. వాస్తవానికి రాజ్యాంగ సవరణ బిల్లును జెపిసికి పంపించాలంటూ మంత్రివర్గ సమావేశంలో ప్రధానమంత్రే స్వయంగా అభిప్రాయపడ్డారట. పారిశ్రామికవేత్త అదానీ వ్యవహారంపై సంయుక్త పార్లమెంటరీ సంఘం (జెపిసి)నియామకానికి విపక్షాలు పదేపదే డిమాండ్ చేసినా, సభను అనేక మార్లు స్తంభింపజేసినా ఒప్పుకోని ప్రధాని అండ్ కో, జమిలి ఎన్నికల బిల్లుపై అడగకముందే అంగీకరించడం వెనుక ఆలోచన వేరు. సభలో బిజెపి అత్యధిక సీట్లు గల పార్టీ కాబట్టి ఆ పార్టీ సభ్యులే సంయుక్త పార్లమెంటరీ సంఘంలోనూ ఎక్కువ మంది ఉంటారు. అక్కడ వారి మాటే చెల్లుబడి అయ్యే అవకాశం ఉంటుంది. పైగా జెపిసి నివేదిక సమర్పించడానికి **90** రోజుల గడువు ఉంటుంది. ఈలోగా ఇతర పార్టీలకు గాలం వేయడానికి తమకు తగిన సమయం ఉంటుందన్న దూరాలోచనే జెపిసి నియామకానికి కారణంగా కనిపిస్తోంది. ఒకవేళ సకాలంలో మద్దతు కూడగట్టలేకపోతే జెపిసి గడువును పొడిగించే అవకాశం ఉండనే ఉంది. లోక్‌సభలో ఎన్‌డిఎకు ఉన్న బలం **293** మాత్రమే. రాజ్యాంగ సవరణ బిల్లుపై ఓటింగ్ నిర్వహించే రోజున సభలో పూర్తి సంఖ్యలో **543** మంది సభ్యులూ హాజరైతే ఎన్‌డిఎకు **362** మంది సభ్యుల మద్దతు అవసరమవుతుంది. అంటే, తమకు ఉన్నసభ్యులకంటే అదనంగా మరో **69** మంది మద్దతు అవసరమవుతుంది. మొన్నటి ఓటింగ్‌లో నలుగురు సభ్యులు కలిగిన వైసిపి కూడా ఈ బిల్లుకు మద్దతు తెలిపింది. ఇండియా కూటమిలో చేరని మరో ఆరు పార్టీలకు చెందిన తొమ్మిదిమంది ఎంపిలు జమిలి బిల్లును ప్రస్తుతానికి వ్యతిరేకించినా, వీరు చివరివరకూ అదే వైఖరికి కట్టుబడి ఉండకపోవచ్చు. మరో మూడు నెలల్లో ఇలాంటి మరికొన్ని పార్టీలను బిజెపి కూడగట్టదని అనుకోలేం. పైపెచ్చు ఇండియా కూటమిలో పొడసూపుతున్న విభేదాలు కూడా ఎన్‌డిఎకు కలసిరావచ్చు. ఇండియా కూటమి పక్షాలన్నీ ఏకతాటిపై నిలిచి జమిలి ఎన్నికల బిల్లును వ్యతిరేకించినా, జెపిసి నివేదిక సమర్పించేంత వరకూ ఈ ఐకమత్యం ఇలాగే ఉంటుందా లేక బిజెపి నేతల ప్రలోభాలకు లోనై జమిలి వైపు మొగ్గుచూపేవారు ఉంటారా అనేది వేచి చూడవలసిన అంశం.

# ధరణి కంటే భూభారతి ఏ విధంగా గ్రేట్?

# రైతుల భూ సమస్యలన్నీ తీరుస్తుందా?




%ధరణి.. ఇకపై భూ భారతిగా మారుతోంది. ధరణి స్థానంలో భూమాతను తెస్తామని గత ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ఇందులో భాగంగానే.. భూ సమస్యల నివారణకు తెలంగాణ ప్రభుత్వం నూతన రెవెన్యూ చట్టం తీసుకొచ్చింది. భూ దస్త్రాలు, యాజమాన్య హక్కుల చట్టం-2024 బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టారు రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ప్రస్తుతం అమల్లో ఉన్న ఆర్ఓఆర్-2020 స్థానంలో కొత్తగా భూ భారతి బిల్లుకు తెలంగాణ శాసనసభ ఆమోదం తెలిపింది. 2 కోట్ల 76 లక్షల ఎకరాలు. ఇదీ తెలంగాణ భూభాగం. మరి ఇందులో ప్రభుత్వ భూమి ఎంతో ప్రభుత్వానికి తెలుసా..? కచ్చితంగా తెలీదు..! అటవీ, రెవెన్యూ శాఖల మధ్య ఓ వివాదం ఉంది. చిన్న గొడవ కాదు.. 5 లక్షల ఎకరాలకు సంబంధించింది అది. అంటే.. అటవీశాఖ కింద ఎంత భూమి ఉంది. రెవెన్యూ శాఖ కింద ఎన్ని ఎకరాలు ఉన్నాయో తెలీదన్నట్టేగా? ఆశ్చర్యం ఏంటంటే.. ఓ పదేళ్ల క్రితం భూమి అమ్మేసిన వ్యక్తికి.. సడెన్‌గా అతని పేరు మీదకి ఆ భూమే వచ్చి చేరింది. ఇది మ్యాజిక్ కాదు.. ఒక యదార్థం. భూమి తన పేరు మీదే ఉందనుకుని గుండెలపై చేతులు వేసుకుని హాయిగా నిద్రపోతున్న వ్యక్తికి.. సడెన్‌గా 'మీ పేరు మీద అసలు భూమే లేదే' అనే వార్త తెలిసింది. పోనీ ఎవరైనా కబ్జా చేశారా అంటే.. అదేం కాదు. కాని, అతని పేరు మీద భూమి లేదంతే..! ఇలాంటి సమస్యలేం చిన్నవేం కావు. గుర్తుండే ఉంటుంది.. 2019లో తహశీల్దారు విజయ రెడ్డిపై పెట్రోల్ పోసి సజీవ దహనం చేశారు. కారణం.. భూ సమస్య. దిగుబడి రాక, అప్పులు తీర్చలేకనే రైతులు ఆత్మహత్య చేసుకుంటారనుకుంటాం. కానీ, వాటిలో ఒక కారణం.. భూ సమస్య. ప్రజలు కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకునేందుకు ఎన్నో కారణాలుండొచ్చు. వాటిలో ఒక కారణం.. భూసమస్యే. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ భూసమస్యను ఎవరూ తీర్చలేకపోతున్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాలంలో భూభారతి పేరుతో సర్వేకు ప్రయత్నించారు. ఆ తరువాత కేసీఆర్ హయాంలో ధరణి తీసుకొచ్చారు. రేవంత్‌రెడ్డి సర్కార్ ఇప్పుడు భూభారతి తీసుకొచ్చింది. మరి ఇప్పటికైనా భూసమస్యలు తీరేనా? ఇంతకీ ధరణితో వచ్చిన ఇబ్బందులేంటి? భూభారతి చట్టంతో దొరికే పరిష్కారాలేంటి? డిటైల్డ్‌గా తెలుసుకుందాం..! ధరణి పోర్టల్ కాదిక.. భూభారతి. అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో కలుపుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. ధరణి స్థానంలో భూమాత పోర్టల్ తీసుకొస్తామని చెప్పింది. కాని, చాలా రాష్ట్రాల్లో భూమాత పేరు ఉండడంతో.. 'భూభారతి'ని తీసుకొస్తున్నట్టు ప్రకటించింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం. ఇందులో భాగంగానే.. 'రికార్డ్స్ ఆఫ్ రైట్స్-2020' చట్టాన్ని రద్దు చేసి కొత్తగా RoR-2024 చట్టాన్ని తీసుకొచ్చారు. ఈ RoR గురించి సింపుల్‌గా చెప్పుకోవాలంటే.. భూ యజమానులకు హక్కు కల్పించడం. ఆ హక్కును రికార్డుల్లోకి ఎక్కించడం. రికార్డుల్లో పేరు ఉందంటే.. ఇక ఆ భూమికి ఢోకా లేదనే అర్థం. అందుకే, RoR చట్టానికి అంత ప్రాధాన్యత.ఇంతకీ కొత్త RoR చట్టంతో సమస్యలకు పరిష్కారాలకు దొరుకుతాయా అంటే.. కచ్చితంగా దొరుకుతాయనే అంటోంది రాష్ట్ర ప్రభుత్వం. మరీ ముఖ్యంగా RoR-2020 కారణంగా కోర్టుల చుట్టూ తిరుగుతున్న రైతులు కొన్ని వేల మంది ఉన్నారు. కారణం.. RoR-2020 చట్టం ప్రకారం ఏదైనా భూసమస్యను కలెక్టర్ రిజెక్ట్ చేస్తే, ఇక అంతే.. సరాసరి కోర్టుకు వెళ్లాల్సిందే..! మరో ఆప్షనే లేదు. ఉదాహరణకు.. ధరణి పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ జరిగితే, వెంటనే మ్యుటేషన్ కూడా జరిగిపోతుంది. ఇంతవరకు బాగానే ఉన్నా.. పొరపాటున ఏదైనా తప్పు జరిగితే మాత్రం.. దానికి పరిష్కారం చూపే వ్యవస్థే లేదు. ఇదొక్కటనే కాదు.. చాలా సమస్యలకు పరిష్కారం చూపే వ్యవస్థలే లేవు. ఇది వరకు తహశీల్దారు దగ్గర భూసమస్య తేల్చుకునే వారు. అక్కడ కాకపోతే ఆర్డీవో దగ్గర. అక్కడా పరిష్కారం దొరక్కపోతే కలెక్టర్ దగ్గరికి వెళ్లేవారు. కాని, RoR -2020 ప్రకారం.. డైరెక్టుగా కలెక్టర్ దగ్గరికే వెళ్లాలి. అక్కడ పరిష్కారం దొరకకపోతే మాత్రం కోర్టుకే వెళ్లాల్సి ఉంటుంది. ఇలా దాదాపు 3 లక్షల కేసులు కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్నాయి. ఒకసారి కోర్టుకు వెళ్లామంటే దాదాపుగా వారాలు, నెలల పాటు కోర్టుల చుట్టూ తిరగాల్సిందే. ఒక్కోసారి ఆర్డర్ కోసం ఏళ్లపాటు ఎదురుచూడాల్సిన పరిస్థితి. దీనికి తోడు కోర్టు ఫీజులు, లాయర్లకు ఫీజులు చెల్లించాలి. సాధారణ రైతుకు ఇదంతా తలకు మించిన భారం. యూజర్ ఫ్రెండ్లీ గవర్నెన్స్ ఉండాల్సిన చోట.. ఇంత జంఝాటం ఉండకూడదు. అందుకే, కొత్తగా RoR-2024 చట్టాన్ని తీసుకొచ్చామంటోంది రేవంత్ రెడ్డి సర్కార్. భూముల రిజిస్ట్రేషన్లలో గానీ, మ్యుటేషన్ విషయంలో గానీ ఏదైనా వివాదం వస్తే.. అప్పీల్ చేసుకోవచ్చు. ఆ అప్పీల్‌లో న్యాయం జరగలేదనుకుంటే.. రివిజన్‌కు వెళ్లొచ్చు. సపోజ్.. తహశీల్దారులు, ఆర్డీవోలు తీసుకునే నిర్ణయాలపై అప్పీల్ కోసం కలెక్టర్ లేదా జాయింట్ కలెక్టర్ దగ్గరికి వెళ్లొచ్చు. మరోసారి అప్పీల్ చేసుకోవాలనుకుంటే.. చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్-%జజుూా% దగ్గరికి వెళ్లొచ్చు. అప్పీల్‌లో గానీ, రివిజన్‌లో గానీ ఎవరు ఎలాంటి నిర్ణయం తీసుకున్నా.. ఆ ఆదేశాలను రాతపూర్వకంగా ఇవ్వాలి. ఇవన్నీ RoR-2020 చట్టంలో లేవు. సో, అప్పీల్, రివిజన్‌కు అవకాశం ఇస్తే.. భూసమస్యలన్నీ దాదాపుగా పరిష్కారం అవుతాయంటున్నారు నిపుణులు. అదెలా అంటే.. ఇప్పటి వరకు డేటా ఎంట్రీలో చిన్న తప్పు దొర్లినా సరే.. వాటిని సవరించకుండా నేరుగా కోర్టులోనే తేల్చుకోండంటూ తహశీల్దార్లు, కలెక్టర్లు లిఖితపూర్వకంగా రాసిచ్చేవారు. సో, రైతులకు గానీ, సామాన్యులకు గానీ కోర్టుకు వెళ్లడం తప్ప మరో మార్గం లేకుండా పోయింది. కొత్త చట్టం RoR -2024 ప్రకారం.. కేవలం వారం రోజుల లోపే 2 లక్షల 36 వేల పెండింగ్ దరఖాస్తులకు క్లియరెన్స్ వచ్చేస్తుందని ప్రభుత్వ అధికారులు సైతం చెబుతున్నారు. RoR - 2024 చట్టం వల్ల జరిగే అతిపెద్ద ప్రయోజనం ఇదే. ఇక సాదాబైనామా దరఖాస్తుల క్లియరెన్స్ కోసం 9 లక్షల 36 వేల మంది ఎదురుచూస్తున్నారు. వీళ్లందరికీ.. మళ్లీ దరఖాస్తు చేసుకునే అవసరమే రాకుండా కొత్త చట్టం ప్రకారం పరిష్కారం చూపబోతున్నారు. అంతేకాదు.. సాదాబైనామాల విషయంలో ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే.. మళ్లీ అప్లికేషన్లను స్వీకరించే వెసులుబాటు కొత్త చట్టంలో కల్పించారు. పైగా ఈ సాదాబైనామాలపై నిర్ణయాధికారాలన్నీ ఇప్పటి వరకు కలెక్టర్ల దగ్గరే ఉండేవి. కొత్త చట్టం ద్వారా సాదాబైనామాల పరిష్కార అధికారాలు ఆర్డీవోలకు అందబోతున్నాయి. ధరణి వచ్చాక చాలా సమస్యలు పుట్టుకొచ్చాయి. పోర్టల్‌లో నమోదు చేసిన భూమి విస్తీర్ణానికి, అసలు భూ విస్తీర్ణానికి చాలా తేడా కనిపించింది. ఎప్పుడో భూమి అమ్మేసిన వారికి తిరిగి వాళ్ల భూమి వాళ్లకే వచ్చింది. డబ్బులిచ్చి కొనుక్కుని, రిజిస్ట్రేషన్ కూడా పూర్తి చేసుకున్న వారి భూమి మాయం అయింది. ఇక సర్వే నెంబర్లలోనూ ధరణిలో లోపాలు కనిపించాయి. కొన్ని సర్వే నెంబర్లు అయితే.. ఏకంగా మాయం అయ్యాయి. ప్రభుత్వ భూములు, ప్రైవేట్ ఆస్తుల వివరాల నమోదులో కూడా చాలా తేడాలు కనిపించాయి. వీటన్నింటికీ కొత్త చట్టంతో పరిష్కారం లభించబోతోంది. భూసమస్యలన్నింటికీ కారణం.. భూసర్వే చేయకపోవడం. ఆ ఒక్క సర్వే చేస్తే చాలు.. దాదాపుగా 99 శాతం భూసమస్యలన్నీ తీరిపోతాయి. మరి చేయొచ్చుగా..! చెప్పడం ఈజీనే.. చేయడం ఎంత కష్టమో తెలుసా. భూసర్వేను పర్ఫెక్టుగా చేయాలంటే ఇప్పుడున్న టెక్నాలజీ ప్రకారం.. కనీసంలో కనీసం రెండేళ్లు పడుతుంది. పైగా అధికార యంత్రాంగాన్ని కూడా పెద్ద ఎత్తున ఉపయోగించాల్సిన అవసరం ఏర్పడుతుంది. దాదాపుగా వెయ్యి కోట్ల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి ఉంటుంది. అందుకే, భూసర్వే విషయంలో ప్రతి ప్రభుత్వం వెనకడుగు వేస్తోంది. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో భూభారతి పేరుతో భూసర్వే చేయాలనుకున్నారు. 2018లో చంద్రబాబు ప్రభుత్వం భూసేవ పేరుతో సర్వే చేయించాలనుకున్నారు. కాని, అవేవీ పట్టాలెక్కలేదు. ఆశ్చర్యం ఏంటంటే.. ఇప్పటికీ నిజాం కాలంలో చేసిన భూస్వరేనే ఆధారం. నిజాం పాలనలో షెత్వార్ పేరుతో 1936లో భూసర్వే చేశారు. ఇప్పటికి 84 ఏళ్లు దాటింది. అప్పటి నుంచి ఏ ఒక్క ప్రభుత్వం కూడా భూ సర్వేను పూర్తిస్థాయిలో జరిపించిందే లేదు. తెలంగాణలో భూముల సమస్యలకు ప్రధాన కారణం.. సరిహద్దు గొడవలే. రికార్డుల్లో ఒక విస్తీర్ణం ఉంటుంది, వాస్తవంలో విస్తీర్ణంలో తేడా ఉంటుంది. ధరణిలో ఎక్కువ శాతం పరిష్కారం కాని సమస్యలన్నీ ఇవే. సో, భూభారతి పేరుతో కొత్త పోర్టల్ తీసుకొచ్చినా సరే.. సమస్యలన్నీ పరిష్కారం కావాలంటే కచ్చితంగా భూసర్వే చేయాలన్నది నిపుణుల మాట. ప్రస్తుతం భూరికార్డులన్నీ అస్తవ్యస్థంగా ఉండడం వల్లే.. ప్రతి గ్రామంలో వందల్లో భూసమస్యలున్నాయి. 9 లక్షల సాదాబైనామా దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారు. నిషేధిత జాబితాలోని లక్షలాది ఎకరాల పట్టా భూములు ఉన్నాయి. 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూముల సమస్యలు తీర్చలేకపోతున్నారు. సర్వే చేయని కారణంగానే 10 లక్షలకు పైగా కౌలుదారుల గుర్తింపు జరగడం లేదు. వేల మంది ఆదివాసీలు, గిరిజనులకు పోడుభూముల పట్టాలు దక్కడం లేదు. ప్రస్తుత భూ సమస్యలకు అసలైన పరిష్కారం భూసర్వేనే అనేది ఓ వాదన. ధరణి విషయంలో జరిగిన అతిపెద్ద మిస్టేక్.. రూల్స్‌ను తయారు చేయకపోవడం. సమగ్రమైన చట్టం తీసుకొచ్చామని చెప్పిన గత ప్రభుత్వం.. ఇప్పటి వరకు రూల్స్ ఫ్రేమ్ చేయలేదు. దాని కారణంగానే ఎన్నో తప్పులు జరిగాయి. ప్రస్తుతం భూభారతి చట్టానికి కూడా ఇంకా రూల్స్ ఫ్రేమ్ చేయలేదు. కాకపోతే.. మూడే మూడు నెలల్లో రూల్స్ తయారుచేస్తామని చెబుతున్నారు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి. ఆల్రెడీ ధరణి విషయంలో జరిగిన తప్పులను భూభారతిలో సరిదిద్దే ప్రయత్నం జరిగిందంటోంది రేవంత్ ప్రభుత్వం. ధరణి అర్థంకాక, అందులోని సాంకేతిక సవాళ్ల కారణంగా మధ్యవర్తులపై ఆధారపడాల్సి వచ్చింది. ఫలితంగా సామాన్యులకు ఖర్చులు పెరిగాయి, రైతులను దోపిడీ చేశారు. ధరణి అనేది డిజిటల్ ప్లాట్‌ఫామ్ అయినా సరే.. రిజిస్ట్రేషన్, టైటిల్ డీడ్స్, యాజమాన్య బదిలీల విషయంలో అధికారులకు అడ్డంకులు వచ్చేవి. ముఖ్యంగా ధరణిలో 33 ఆప్షన్స్ ఉండేవి. కాని, ఎన్ని ఆప్షన్స్ ఉన్నా చాలా సమస్యలకు పరిష్కారం మాత్రం దొరకలేదు. భూభారతి చట్టంలో 33 ఆప్షన్స్ బదులు ఆరు ఆప్షన్స్ మాత్రమే తీసుకొచ్చారు. ఇక మాన్యువల్‌గా పహాణీలో 32 కాలమ్స్ ఉండేవి. ధరణిలో ఆ 32 కాలమ్స్‌ను ఒకే కాలమ్‌గా చేశారు. ఇప్పుడు దాన్నే 11 కాలమ్స్‌గా చేస్తున్నారు. ధరణి వచ్చాక ప్రైవసీ పేరుతో కొన్ని వివరాలను బయటపెట్టే అవకాశం లేకుండా చేసింది. కాని, భూభారతిలో ఆ అవకాశమే లేదు. ఎవరైనా, ఎక్కడి నుంచైనా భూముల వివరాలు చూసుకోవచ్చు. ఇక భూభారతిలో ప్రధానమైనది.. భూధార్. ప్రతి ఒక్కరికీ ఆధార్ ఎలా ఉందో.. అలా భూధార్ నెంబర్ కూడా ఇవ్వబోతున్నారు. ప్రతి ఒక్క కమతానికి ఒక భూధార్ నెంబర్‌ను కేటాయిస్తారు. ఆ నెంబర్‌తో వ్యక్తుల భూములు, వాటి విస్తీర్ణం, క్రయవిక్రయాలన్నీ రికార్డుల్లోకి వస్తాయంటున్నారు. భూభారతి, RoR -2024 చట్టంతో కలిగే ప్రయోజనాలేంటి అని అడిగితే.. భూమి ఉన్న ప్రతి రైతుకు కొత్త చట్టంతో పాస్ పుస్తకాలు వస్తాయి. రిజిస్ట్రేషన్ చేసుకున్న తర్వాత వెంటనే మ్యుటేషన్ అవడంతో పాటు పాస్ పుస్తకం జారీ చేస్తారు. సరిహద్దు వివాదాలు, డబుల్ రిజిస్ట్రేషన్లకు అవకాశం లేకుండా పాస్ పుస్తకంలో మ్యాప్ కూడా ఉంటుంది. అంటే.. మ్యుటేషన్‌కు మ్యాప్‌ని తప్పనిసరి చేశారు. భూ సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలోనే రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉంటుంది. ప్రత్యేకంగా ట్రిబునల్స్ కూడా ఏర్పాటు చేస్తారు. పేద రైతులకు ఉచితంగా న్యాయ సహాయం అందించబోతున్నారు. కొత్త రెవెన్యూ చట్టంతో గ్రామానికో రెవెన్యూ అధికారితో రెవెన్యూ సేవలన్నీ అందుబాటులోకి రానున్నాయి.ఇకపై డిజిటల్ ల్యాండ్ రికార్డులను సరిదిద్దడానికి ఇందులో అవకాశం ఉంది. ఇదొక్కటి లేకనే లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. భూ రికార్డుల ప్రక్షాళన పేరుతో పార్ట్-%దీ% కింద 18 లక్షల ఎకరాలను చేర్చారు. దీనివల్ల వేల మంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కేసులపై నిర్ణయం తీసుకునేందుకు కొత్త చట్టంలో వీలు కల్పించారు. భవిష్యత్తులో భూముల రీ-సర్వే జరిగితే.. కొత్త %=శీ=% సిద్ధం చేయడానికి వీలుగా నిబంధన చేర్చారు. భూమి విక్రయం, బహుమతి, తనఖా, మార్పిడి, వారసత్వం, సివిల్ లేదా రెవెన్యూ కోర్ట్ ఆర్డర్, లోక్ అదాలత్ అవార్డు, అసైన్‌మెంట్ పట్టా, ఓఆర్సీ, 38ఈ, 13బీ, సేల్ సర్టిఫికేట్‌తో పాటు ఇతర చట్టబద్ధమైన పద్ధతుల ద్వారా హక్కులను పొందిన యజమానుల హక్కులను కొత్త చట్టంలో నమోదు చేస్తారు. RoR -2020 చట్టంలో వీటికి అవకాశం లేకపోవడంతో ఈ మార్పు తీసుకొచ్చారు. ఉదాహరణకు 13బీ, 38ఈ, ఓఆర్సీ, లావుని పట్టా వంటి మార్గాల్లో భూమి వచ్చినప్పుడు.. పాస్ పుస్తకాలు పొందే అవకాశం పాత చట్టంలో లేదు. ఇప్పుడు వీరందరికీ పాస్ పుస్తకాలు ఇచ్చే అవకాశం కొత్త చట్టం కల్పిస్తోంది. వీటిని ఆర్డీవో లేదా సబ్-కలెక్టర్ విచారించి మ్యుటేషన్ చేస్తారు. ఇక భూమి అమ్మకం, బహుమతి, తనఖా, మార్పిడి సమయంలో తహశీల్దార్ ఆటో మ్యుటేషన్ చేస్తారు. వీటిలో మోసం జరిగినప్పుడు మ్యుటేషన్‌ను నిలిపివేసే అధికారాలు తహశీల్దార్‌కు ఉంటాయి. వారసత్వం విషయంలో విచారణ జరిపి నిర్దేశించిన సమయంలో మాత్రమే తహశీల్దార్ మ్యుటేషన్ చేస్తారు. ఎందుకంటే.. ధరణిలో ఎలాంటి విచారణ లేకుండానే మ్యుటేషన్ చేసేవారు. దీనికారణంగా కుటుంబాలలో భూవివాదాలు వచ్చాయి. అందుకే, ఈ మార్పు చేశారు. ఇక రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు మినహా ఇతర కేసుల్లో మ్యుటేషన్ చేసే ముందు తప్పనిసరిగా విచారణ జరుగుతుంది. ఆబాది భూములు.. అంటే గ్రామకంఠాలను మున్ముందు RoR లో నమోదు చేస్తారు. ఈ ఆబాదీ, వ్యవసాయేతర భూములను స్థానిక సంస్థలు మ్యుటేషన్ చేస్తాయి. భవిష్యత్తులో పట్టాదారు పాస్ పుస్తకం, టైటిల్ డీడ్‌కు అదనంగా భూధార్ కార్డ్ కూడా జారీ చేస్తారు. 2014 జూన్ 2వ తేదీ లోపు.. అంటే తెలంగాణ ఏర్పాటు ముందు వరకు పెండింగ్‌లో ఉన్న సాదాబైనామా దరఖాస్తులను రెగ్యులరైజ్ చేసేందుకు కొత్త చట్టంలో అవకాశం ఏర్పడింది. ఇకపై భూరికార్డుల సవరణ కోసం సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సిన అవసరం లేదు. యాజమాన్య వివాదాలు, పంపకాల కేసుల విషయంలో మాత్రమే సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సిన అవసరం ఏర్పడుతుంది. RoR ఆధారంగా పహాణిలో నమోదు చేయాల్సి ఉంటుంది. అంటే.. RoR -2020 చట్టంలో ఉన్నట్టుగా గ్రామ రికార్డులను RoR కు లింక్ చేసే అవకాశం లేదు. మొత్తానికి, ఈ కొత్త చట్టం తీసుకురావడానికి పెద్ద కసరత్తే జరిపింది ప్రభుత్వం. మేధావులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకుంది. బీఆర్ఎస్ నుంచి మాజీమంత్రి హరీష్‌రావు, మాజీ ఎంపీ వినోద్ అభిప్రాయాలను కూడా తీసుకుని కొత్త చట్టం రూపొందించారు. ఈ కొత్త చట్టం సక్సెస్ అవుతుందా లేదా అనేది మరో మూడు నెలల తరువాత.. చట్టం అమల్లోకి వచ్చాక రైతులు ఇచ్చే ఫీడ్‌బ్యాక్ ఆధారంగానే ఉంటుంది. సో, వెయిట్ అండ్ సీ..!

# హిందూ మతం ప్రపంచ శాంతిని కోరుకుంటుంది..

# సేవే మానవాళి ధర్మం: మోహన్ భగవత్

భారతదేశంలో మైనారిటీల సమస్యలను పరిష్కరించాలంటూ తరచుగా సలహా ఇస్తారు, ప్రస్తుతం ఇతర దేశాలలో మైనారిటీ వర్గాలు ఎదుర్కొంటున్న పరిస్థితిపై ఎవరూ స్పందించడం లేదని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ఎస్ఎస్ ) చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. మహారాష్ట్ర పుణేలో జరిగిన 'హిందూ సేవా మహోత్సవ్' ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ప్రపంచ శాంతి గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ శాంతి గురించి మన దేశానికి సలహా ఇస్తున్నారు. కానీ అయా దేశాల్లో యుద్ధాలు ఆగడం లేదన్నారు. మన దేశంలోని మైనారిటీల గురించి ఆందోళన చెందుతారు. బయట దేశాల్లో మైనార్టీలు ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొంటున్నారో ఏ ఒక్కరూ ప్రశ్నించరని మోహన్ భగవత్ అన్నారు. హిందూ స్పిరిచ్యువల్ సర్వీస్ ఆర్గనైజేషన్ ద్వారా హిందూ సేవా మహోత్సవ్‌ను పూణేలోని శిక్షణ్ ప్రసార మండలి కళాశాల మైదానంలో నిర్వహించారు. ఈ ఉత్సవాలు డిసెంబర్ 22 వరకు కొనసాగుతాయి. ఈ సందర్భంగా మోహన్ భగవత్ ప్రసంగించారు. ఈ సందర్భంగా హిందూ సంస్కృతి, ఆచార వ్యవహారాలు, సామాజిక సేవ గురించిన సమాచారం అందించారు. మహారాష్ట్రలోని అనేక దేవాలయాలు, సామాజిక, మత సంస్థలు, మఠాలు మరియు దేవాలయాల సేవా కార్యక్రమాలు ఈ పండుగలో భాగంగా ఉన్నాయి.

మానవాళికి సేవ చేస్తూ ప్రచారానికి దూరంగా ఉండాలని సర్సంఘచాలక్ అన్నారు. హిందూత్వం అనేది శాశ్వత ధర్మం. ఈ శాశ్వతమైన, సనాతన ధర్మానికి చెందిన ఆచార్యులు సేవా ధర్మాన్ని అనుసరించాలన్నా మోహన్ భగవత్. సేవా ధర్మం మానవత్వ ధర్మమని అయస అన్నారు. హిందూ సంస్కృతి, ఆచారాలు, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. సేవ చేస్తున్నప్పుడు ప్రచారానికి దూరంగా ఉండడం మన స్వభావమన్న మోహన్ భగవత్, సేవ చేసే వారు, కనపడకుండా చేస్తారన్నారు. నిరంతరం ఎక్కువ సేవ చేయాలని కోరుకుంటారు. సేవా ధర్మాన్ని అనుసరిస్తూనే, మనం అతివాదులుగా ఉండకూడదన్నారు. మానవాళి ధర్మమే ప్రపంచ ధర్మం. అది సేవ ద్వారా వ్యక్తపరచాలని అన్నారు. హిందూ మతం ప్రపంచ శాంతిని కోరుకుంటుందని, అయితే మైనారిటీల పట్ల శ్రద్ధ వహించడం కూడా ముఖ్యమని ఆయన అన్నారు. మన జీవనోపాధికి ఏది అవసరమో అది



తప్పక చేస్తామని, అందుకు అనుగుణంగా రెట్టింపు సేవ కూడా చేయాలని డాక్టర్ మోహన్ భగవత్ అన్నారు. ప్రపంచం మన రక్షకుడనే భావన కలిగి ఉండాలి, వినియోగం కోసం కాదన్నారు.

ఈ సందర్భంగా శిక్షణ ప్రసార మండలి అధ్యక్షుడు న్యాయవాది ఎస్‌కే జైన్, ఉపాధ్యక్షుడు శ్రీ కృష్ణ చితాలే, హిందూ సేవా మహోత్సవ్ అధ్యక్షుడు కృష్ణకుమార్ గోయల్, స్వామి గోవింద్ దేవ్ గిరి మహరాజ్, జ్యోతిష్యుడు లభేష్ ముని మహరాజ్, ఇస్కాన్ గౌరంగ్ ప్రభు, హిందూ ఆధ్యాత్మిక సేవా సంస్థ జాతీయ కన్వీనర్ గున్వాన్ కొఠారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి గోవింద్ దేవ్ గిరి మహరాజ్ మాట్లాడుతూ దేశం అంటే భూమి, సమాజం, సంప్రదాయాలతో నిర్మితమైందన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ పూణే భూమికి సేవ చేశారు. రాజమాత జిజియా ఈ పవిత్ర భూమిలో గణేశుడిని స్థాపించారు. అన్ని ఆచారాలకు పరాకాష్ట సేవే ఆరాధన అన్నారు.

ఇస్కాన్ చీఫ్ గౌరంగ ప్రభు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మంలో దాతృత్వం, నైతికత, స్వీయ-సాక్షాత్కారం అనే మూడు స్తంభాలాంటివన్నారు. లభేష్ ముని మహరాజ్ మాట్లాడుతూ మన మహిమాన్విత మతం ఒక్కటేనని, సేవా కుంభ్ ప్రారంభమైందన్నారు. ఈ సందర్భంగా గున్వంత్ కొఠారి దేశవ్యాప్తంగా జరుగుతున్న హిందూ సేవా మహోత్సవ్ గురించి సమాచారం అందించి దాని ఆవశ్యకతను వివరించారు. ఉత్సవంలో కృష్ణకుమార్ గోయల్ ప్రారంభోపన్యాసం చేశారు.

## మీరు పన్నులేస్తే మేమూ వేస్తాం.. భారత్‌కు ట్రంప్ హెచ్చరిక



వాషింగ్టన్ : తమ దేశం నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై భారత్ సహా పలు దేశాలు అధిక పన్నులు వేస్తున్నాయని అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ అసహనం వ్యక్తం చేశారు. తాము కూడా ఆ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న వస్తువులపై అలాగే ఎక్కువ పన్నులు వసూలు చేస్తామని ఆయన విలేకరులతో అన్నారు. 'వారు మా మీద పన్నులు వేస్తే అంతే మొత్తంలో మేమూ వారిపై పన్నులు విధిస్తాం. మేము పన్నులు వేస్తే వారూ వేస్తారు. అన్ని సందర్భాలలోనూ వారు మాపై పన్నులు వేస్తున్నారు. మేమేమో వారిపై వేయడం లేదు' అని ట్రంప్ వ్యాఖ్యానించినట్లు పిటిఐ వార్తా సంస్థ తెలిపింది. చైనాతో వాణిజ్య ఒప్పందంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు బదులిస్తూ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఆయన భారత్, బ్రెజిల్ దేశాలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. కొన్ని అమెరికా వస్తువులపై ఈ రెండు దేశాలతో పాటు మరికొన్ని దేశాలు కూడా అధిక పన్నులు వసూలు చేస్తున్నాయని ట్రంప్ చెప్పారు. అమెరికా వస్తువులపై భారత్ వంద శాతం పన్ను వేస్తే అమెరికా కూడా ప్రతిగా అంతే వసూలు చేస్తుందని ఆయన స్పష్టం చేశారు. 'భారత్ మాపై వంద శాతం పన్ను వేస్తే మేము ఏమీ వేయకూడదా? మీకు తెలుసు. వారు మాకు ఓ సైకిల్ పంపితే మేము కూడా సైకిల్ పంపుతాం' అని అన్నారు.

## భారత్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధం

### చైనా విదేశాంగ మంత్రితో అజిత్ దోవల్ భేటీ

### సరిహద్దు సమస్య సహా పలు అంశాలపై చర్చలు



బీజింగ్ : సరిహద్దుల్లో శాంతి స్థాపన, గత నాలుగేళ్లుగా స్తంభించిన ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణతో సహా పలు అంశాలపై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి మధ్య బుధవారం చర్చలు జరిగాయి. భారత ప్రతినిధి బృందానికి నాయకత్వం వహిస్తున్న దోవల్ మంగళవారమే ఇక్కడకు చేరుకున్నారు. ఐదేళ్ల విరామం అనంతరం జరుగుతున్న ప్రత్యేక ప్రతినిధుల 23వ సమావేశంలో పాల్గొనేందుకు వీరు అక్కడకు వెళ్లారు. చైనా కాలమానం ప్రకారం ఉదయం 10గంటలకు చర్చలు ఆరంభమయ్యాయి. తూర్పు లడఖ్‌లో గస్తీకి, బలగాల ఉపసంహరణ కుదిరిన ఒప్పందం నేపథ్యంలో ద్వైపాక్షిక సంబంధాలను పునర్నిర్మించుకునేందుకు పలు అంశాలపై ఇరువురు నేతలు చర్చలు జరుపుతున్నారు. భారత్‌తో కలిసి పనిచేసేందుకు చైనా సిద్ధంగా వుందని చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ మీడియాకు తెలిపారు. ఇరు దేశాల నేతల మధ్య కుదిరిన ఉమ్మడి అవగాహన, సర్దుబాటును అమలు చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. పరస్పర ప్రయోజనాలు కలిగిన అంశాలను గౌరవిస్తూ, చర్చలు, కమ్యూనికేషన్ ద్వారా పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవాలని నేతలు భావించారు. సరిహద్దుల్లో శాంతి భద్రతల నిర్వహణపై ఇరు దేశాల ప్రత్యేక ప్రతినిధులు చర్చించనున్నారు. సహేతుకమైన, పరస్పర ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని అన్వేషించాలని నిర్ణయించారు.

## సజ్జల భార్గవ్ క్వాష్ పిటిషన్.. ప్రతివాదులకు కోర్టు నోటీసులు



అమరావతి: వైఎస్సార్‌సీపీ నేత సజ్జల భార్గవ్ రెడ్డి క్వాష్ పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ క్రమంలో ప్రతివాదులకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అనంతరం, తదుపరి విచారణను ఫిబ్రవరి మొదటి వారానికి వాయిదా వేసింది. అంతకుముందు.. ఏపీ హైకోర్టులో సజ్జల భార్గవ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై ఆయన తరఫున సీనియర్ న్యాయవాది పొన్నవోలు సుధాకర్ రెడ్డి వాదనలు వినిపించారు. ఇది అసలు విచారణ అర్హత లేని కేసంటూ కోర్టు దృష్టికి తీసుకెళ్లారాయన. ఈ కేసులకు అసలు విచారణ అర్హత లేదు. ఎవరు పైన అయితే పోస్ట్ పెట్టారో వాళ్లు కంప్లైంట్ చేయలేదు. ఎవరో మూడో వ్యక్తి కంప్లైంట్ చేస్తే కేసు నమోదు చేశారు. ఈ పోస్టులపై ఐటీ సెక్షన్స్ బదులుగా.. పోలీసులు నాన్‌బెయిలబుల్ సెక్షన్స్ పెట్టారు. ఇది ఆర్గనైజర్ క్రైమ్ అని పోలీసులు చెప్తున్నారు. కానీ, ముమ్మాటికి ఇది అలాంటి నేరమేం కాదు అని పొన్నవోలు వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న కోర్టు.. విచారణను వాయిదా వేసింది. ఎటువంటి కఠిన చర్యలు తీసుకోవద్దన్న ఆదేశాలను పొడిగిస్తున్నట్లు తెలిపింది.

## మళ్లీ డయేరియా కలకలం..

## 15కు చేరిన బాధితుల సంఖ్య



అనకాపల్లి: అనకాపల్లి జిల్లాలో డయేరియా కలకలం సృష్టిస్తోంది. జిల్లాలో డయేరియా బాధితుల సంఖ్యల 15కు చేరుకుంది. వరుస డయేరియా కేసుల కారణంగా ఉమ్మడి విశాఖ జిల్లావాసులు భయంతో వణికిపోతున్నారు. ఇక, డయేరియా ఎందుకు ప్రబలింది అనేది ఇప్పటికీ స్పష్టత రాలేదు. వివరాల ప్రకారం.. అనకాపల్లిలోని పరవాడ మండలం, భరణికం గ్రామంలో డయేరియా విజృంభిస్తోంది. తాజాగా డయేరియా బాధితుల సంఖ్య 15కు చేరుకుంది. ప్రస్తుతానికి ఇద్దరు, ముగ్గురు స్వల్పంగా కోలుకున్నారు. పరవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరో 11 మంది చికిత్స తీసుకుంటున్నారు. మరో ఇద్దరిని స్థానికంగా ఉన్న కేర్ ఆసుపత్రికి తరలించారు. ఇటీవలి కాలంలో ఉమ్మడి విశాఖ జిల్లాలో డయేరియా కేసుల సంఖ్యల పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు వణికిపోతున్నారు. అయితే, ఉమ్మడి జిల్లాలో డయేరియా ఎందుకు ప్రబలిందో ఇప్పటికే స్పష్టత రాకపోవడం గమనార్హం. ఇదిలా ఉండగా.. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి రాష్ట్రంలోని పలు జిల్లాల్లో డయేరియా కేసులు భారీ పెరుగుతున్నాయి. ఇప్పటికే డయేరియా బారినపడి పలువురు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే, డయేరియా వ్యాధి ప్రబలకుండా చేయడం కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బాధితులు, వారి కుటుంబ సభ్యులు మండిపడుతున్నారు. అంతకుముందు గుర్లాలో డయేరియా కారణంగా పలువురు ఇబ్బందులు ఎదుర్కొగా.. వ్యాధి కారణంగా మరికొందరు మృతిచెందారు.

# 'జమిలి'కి వేళయిందా?!




మొత్తానికి బీజేపీ చిరకాల వాంఛ నెరవేరటంలో తొలి అడుగుపడింది. దేశంలో జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు ముసాయిదా బిల్లులు మంగళవారం లోక్‌సభలో ప్రవేశించాయి. అందరూ అనుకున్నట్టే ఈ బిల్లులకు విపక్షాల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. వచ్చినంత వేగంగా రెండు బిల్లులూ జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) పరిశీలనకు వెళ్లబోతున్నాయి. తరచు జరిగే ఎన్నికల వల్ల పాలనా నిర్వహణలో అస్థిరత నెలకొంటున్నదని, కీలకమైన ప్రాజెక్టుల సాకారంలో అంతులేని జాప్యం చోటుచేసుకుంటున్నదని, ఎన్నికలకు తడిసి మోపెడు వ్యయం అవుతున్నదని ప్రభుత్వ పెద్దలు చాన్నాళ్లుగా వాదిస్తున్నారు. ఎన్నికల నిర్వహణపై స్పష్టత వుంటే పాలన కుంటు పడదని, అధికార యంత్రాంగంపైనా, ఖజానాపైనా భారం తగ్గుతుందని, వోటింగ్ శాతం పెరుగు తుందని వారి వాదన. ఈ విషయమై కేంద్రం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో నియమించిన బృందం సైతం పాలకుల వాదనకు అనుకూలంగా సిఫార్సులు చేసింది. జమిలి ఎన్నికల వల్ల సుస్థిరత ఏర్పడి పెట్టుబడులు పెరుగుతాయని, ఆర్థికాభివృద్ధికి వీలవుతుందని, వనరుల కేటాయింపు సమర్థంగా చేయొచ్చని వివరించింది. మతపరమైన ఉద్రిక్తతలు తగ్గి భద్రతా బలగాల వినియోగం పెద్దగా ఉండబోదన్నది ఆ బృందం అభిప్రాయం. జమిలి ఎన్నికల నిర్వహణకు రాజ్యాంగంలోని 83, 172, 324 అధికరణాలను సవరించాల్సి వుంటుంది. అందుకోసమే ఈ బిల్లుల్ని ప్రవేశపెట్టారు. వోటర్ల జాబితాకు సంబంధించి రాజ్యాంగంలోని 325 అధికరణను సవరించే మరో బిల్లు అవసరమవుతుంది. కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ) ఆధ్వర్యంలో లోపరహితమైన జాబితా రూపొంది లోక్‌సభ, అసెంబ్లీల ఎన్నికలు ఏకకాలంలో జరుగుతాయని ప్రభుత్వం చెబుతోంది. అంటే జమిలి కేవలం ఈ రెండు సభలకు సంబంధించిందే. ఈ ఎన్నికలు పూర్తయిన వందరోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలుంటాయి. మొత్తానికి ఎన్నికల జాతర అయిదేళ్లకోసారి మాత్రమే ఉంటుంది. మధ్యలో ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వం కుప్పకూలి అసెంబ్లీ ఎన్నికలు తప్పనిసరైతే వాటిని జరుపుతారట. కానీ ఆ కొత్త ప్రభుత్వాల ఆయుష్షు ఆ మిగిలిన సంవత్సరాలకు మాత్రమే పరిమితమవుతుందట. అంటే అయిదేళ్ల కాలానికి ఎన్నికైన ప్రభుత్వం మూడేళ్లకే పతనమైతే... కొత్తగా ఎన్నికలై వచ్చే పాలకులకు కేవలం రెండేళ్లు మాత్రమే పదవీయోగం దక్కుతుందన్నమాట! సారాంశంలో 'ఒకే దేశం – ఒకే ఎన్నిక' ఆదర్శం కాస్తా అట కెక్కినట్టే అవుతుంది. మరి ఈ బిల్లులు సాధించదల్చుకున్నదేమిటి? ఈ బిల్లులు గట్టెక్కటం అంత సులభమేమీ కాదు. ఏ రాజ్యాంగ సవరణ బిల్లుకైనా మూడింట రెండువంతుల మెజారిటీ తప్పనిసరి. ఆ రకంగా చూస్తే 543 మంది సభ్యులున్న సభలో ఈ బిల్లు లకు మద్దతుగా కనీసం 362 మంది వోటేయాలి. కానీ ఎన్డీయే బలం 293. అంటే మరో 69 మంది మద్దతు అవసరమవుతుంది. రాజ్యసభ వరకూ చూస్తే 163 మంది బిల్లులకు అనుకూలంగా వోటే యాలి. కానీ ఎన్డీయే బలం 121. ఆ తర్వాత రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం కూడా తప్పనిసరి. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన చట్టాలు మార్చాలంటే కనీసం సగం అసెంబ్లీలు అందుకు అంగీ కరించాలి. కోవింద్ కమిటీ ముందు 47 రాజకీయ పక్షాలు తమ అభిప్రాయాలు వినిపించాయి. 32 పార్టీలు అనుకూలం కాగా, 15 పార్టీలు 'ఒకే దేశం – ఒకే ఎన్నిక'కు వ్యతిరేకమని తేలింది. ప్రజాస్వామ్యమంటే కేవలం అయిదేళ్లకోసారి జరిగే ఎన్నికలు మాత్రమే కాదన్న సంగతి పాలకులు మరిచిపోయి చాన్నాళ్లయింది. ఎన్నికల్లో చెప్పేది ఒకటైతే, గెలిచాక చేసేది మరొకటి. కేంద్రంలో మాత్రమే కాదు... ఏపీలోని ఎన్డీయే పాలన చూసినా ఈ సంగతి ఇట్టే అర్థమవుతుంది. ఏపీలో నదురూ బెదురూ లేకుండా ఇచ్చిన వాగ్దానాలన్నిటికీ ఎగనామం పెట్టారు. ఇక ఎక్కడ ఎన్ని కలు జరిగినా ఈవీఎంలపై అనుమానాలు మొదలవుతున్నాయి. ఏపీలో ఎన్నికలు పూర్తయినవెంటనే ఈసీ ప్రకటించిన ఓట్లకు లెక్కించినప్పుడు అదనంగా మరో పన్నెండున్నర శాతం ఓట్లు వచ్చిచేరాయి. దేశంలో అత్యధిక నియోజకవర్గాల్లో సగటున వెయ్యి ఓట్లు ఇలా అదనంగా చేరినట్టు బయటపడింది. దీనిపై సంజాయిషీ ఇవ్వాలన్న కనీస సంస్కారం ఈసీకి లేకపోగా... ఈవీఎంలలో పోలైన ఓట్లనూ, వీవీ ప్యాట్ స్లిప్‌లనూ సరిపోల్చాలన్న వినతుల్ని బుట్టదాఖలా చేసింది. పైగా అతి తెలివి ప్రదర్శించి డమ్మీ పోలింగ్ నిర్వహణకు దిగింది! ఏపీకి సంబంధించినంతవరకూ అయితే గడువుకు ముందే వీవీ ప్యాట్ స్లిప్‌లను ధ్వంసం చేశారు. ఈవీఎంల డేటా తొలగించారు. ఈ వైపరీ త్యాలపై తామేం చేయాలన్న స్పృహ, వివేకం కేంద్ర పాలకులకు లేకపోగా... 'ఒకే దేశం–ఒకే ఎన్నిక' లోనే దేశ భవిష్యత్తు సర్వం ఆధారపడి వున్నట్టు భూమ్యాకాశాలు ఏకం చేస్తున్నారు. పైగా ఈ మాదిరి ఎన్నికలు ప్రాంతీయ ఆకాంక్షలనూ, అవసరాలనూ పాతరపెడతాయన్న ఆరోపణలకు సరైన జవాబు లేదు. ఈ విధానం దేశ ఫెడరల్ స్వభావాన్ని దెబ్బతీస్తుందన్న విమ ర్శను బేఖాతరు చేస్తున్నారు. అసలు 140 కోట్ల జనాభా... 30 రాష్ట్రాలు, 6 కేంద్రపాలిత ప్రాంతా లున్న దేశాన్నీ... లెక్కకు మిక్కిలివున్న పార్టీలనూ 'జమిలి' చట్రంలో బిగించి ఒక్క వోటుకి కుదించాలన్న ప్రతిపాదనే వింతై నది. దానిపై బిల్లులు పెట్టేముందు విస్తృతంగా చర్చించి ఏకాభిప్రాయం సాధించాలన్న కనీస ఇంగితజ్ఞానం కొరవడితే ఎలా? అగ్రరాజ్యమైన అమెరికాలోనే నాలుగేళ్లకోసారి అధ్యక్ష ఎన్నికలు జరుపుతూ, రాష్ట్రాల సెనేట్‌లకూ, స్థానిక సంస్థలకూ, ప్రతినిధుల సభకూ నిర్ణీత కాలంలో విడివిడిగా ఎన్నికలు నిర్వహిస్తుండగా దాదాపు 97 కోట్లమంది వోటర్లున్న ఈ అతి పెద్ద దేశంలో జమిలికి తహతహలాడటంలోని మర్మమేమిటి?

# మైత్రీబంధంలో శుభ పరిణామం



ఇది కొంత ఊహించని పరిణామమే కావచ్చు. కానీ కొత్త ఆశలు చిగురింపజేసిన సంఘటన. శ్రీలంక నూతన అధ్యక్షుడు అరుణ కుమార దిసనాయకె తన తొలి విదేశీ పర్యటనకు భారతదేశాన్ని ఎంచుకోవడం, ఢిల్లీ రావడం ఇరుదేశాల మధ్య సత్సంబంధాలకు సానుకూల సూచన. శ్రీలంకలోని అధికార నేషనల్ పీపుల్స్ పవర్ కూటమిలో ప్రధాన భాగస్వామి, సైద్ధాంతికంగా మార్క్సిస్టు భావజాలం వైపు మొగ్గుచూపే రాజకీయ పక్షమైన జనతా విముక్తి పెరుమున (జేవీపీ), దానికి సారథిగా దిసనాయకె చైనా పక్షం వహిస్తారని భావించారు. పైగా రుణాలు, విదేశీ ప్రత్యక్ష పెట్టు బడులు సహా అనేక అంశాలలో ఆధారపడ్డ కొలంబోపై బీజింగ్ ప్రభావమూ తక్కువేమీ కాదు. మరోపక్క, 1980లలో ద్వీపదేశంలో తమిళ వేర్పాటువాదులతో శ్రీలంక అంతర్యుద్ధ వేళ సైన్యాన్ని పంపడం ద్వారా భారత జోక్యం చేసుకోవడాన్ని వ్యతిరేకిస్తూ, జేవీపీ ఆది నుంచి భారత వ్యతిరేక వైఖరితో వ్యవహరించేది. పైపెచ్చు కొంత కాలంగా హిందూ మహాసముద్ర ప్రాంతంలో ప్రాబల్యం కోసం చైనా దూకుడుగా సాగుతూ, మనకు గుబులు పుట్టిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో భారత ప్రయోజనాలకు విరుద్ధంగా శ్రీలంక భూభాగాన్ని వినియోగించుకొనేందుకు అనుమతించేది లేదంటూ భారత పర్యటనలో శ్రీలంక అధ్యక్షుడు ఇచ్చిన హామీ మండువేసవిలో పన్నీటిజల్లు లాంటిది. ఉమ్మడి భద్రతా ప్రయోజనాలు, పరస్పర విశ్వాసం, పారదర్శకతతో క్రమం తప్పకుండా జరపా ల్సిన చర్చలను ఉభయ దేశాల సంయుక్త ప్రకటన ప్రతిఫలించడం విశేషం. ద్వీపదేశాధ్యక్షుడికీ, భారత ప్రధాని మోదీకీ మధ్య భేటీ ఉత్సాహజనకంగా సాగడం చెప్పు కోదగ్గ అంశం. భారత విదేశీ విధానానికి దీన్ని ఓ విజయ సూచనగానూ భావించవచ్చు. రాజపక్స లాంటి శ్రీలంక నేతలు భారత్‌ను అనుమానిస్తూ, ఉద్దేశపూర్వకంగానే చైనా గాఢపరిష్వంగంలోకి చేరిన సందర్భంలో... నూతన అధ్యక్షుడు తన తొలి పర్యటనకు చైనాను కాక భారత్‌ను ఎంచు కోవడం మళ్ళీ పల్లవిస్తున్న స్నేహరాగం అనుకోవచ్చు. వెరసి, చైనాకు స్వల్పంగా దూరం జరిగి, మళ్ళీ భారత్‌తో చిరకాల బంధాలను పునరుద్ధరించుకోవడానికి శ్రీలంక ముందుకు రావడం మారు తున్న ఆలోచనా సరళికి సంకేతం. నిజానికి, కరోనా అనంతర కాలంలో ఆర్థికవ్యవస్థ కుప్ప కూలి పోయి, చేదు అనుభవాలు ఎదురుకావడంతో కొలంబో మార్పు వైపు చూసింది. దానికి తోడు అక్కడ మునుపటి వంశపారంపర్య, కుటుంబపాలిత రాజకీయ పార్టీల స్థానంలో కొత్త రాజకీయ నాయకత్వ ఆవిర్భావం మరింత తోడ్పడింది. అలాగే, ఇరుగుపొరుగు దేశాలకు ప్రథమ ప్రాధాన్య మంటూ భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానం లంకేయుల్ని ఆకట్టుకుంది. 2022లో శ్రీలంక ఆర్థిక సంక్షోభంలో చిక్కుకుపోయినప్పుడు 500 కోట్ల డాలర్ల పైచిలుకు మేర భారత్ సాయంమరువరానిది. ఇవన్నీ కొలంబో ఆలోచనలో మార్పుకు దోహదం చేశాయి. హంబన్‌తోట నౌకాశ్రయాన్ని 99 ఏళ్ళ లీజు మీద చైనాకు కట్టబెట్టడం సహా అనేక తప్పులు శ్రీలంకను వెంటాడాయి. అప్పటి రాజపక్సే సర్కారు వైఖరితో దేశం అప్పుల కుప్పయింది. అలాగే, నిన్నటి దాకా చైనా నౌకలు తమ గూఢచర్య యాత్రలు సాగిస్తూ, నడుమ శ్రీలంక నౌకాశ్రయాల్లో నిష్పూచీగా లంగరు వేసేవి. కానీ, ఇప్పుడు దిసనాయకె తాజా ఆశ్వాసనతో పరిస్థితి మారింది. చైనా నౌకలకు అది ఇక మునుపటిలా సులభమేమీ కాదు. ఇంతమాత్రానికే శ్రీలంకపై చైనా పట్టు సడలిందనుకోలేం. ఢిల్లీ, కొలంబోల మధ్య పాత కథలకు తెరపడి, కొత్త అధ్యాయం మొదలైందనుకో వచ్చు. లంకకు నిధుల అందజేతలో చైనాతో పోటీ పడలేకున్నా, రక్షణ సహా అనేక అంశాల్లో భారత – శ్రీలంకల మధ్య ఒప్పందాలు కలిసొస్తాయి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం, సౌరశక్తి – పవన విద్యుత్ శక్తి, డిజిటల్ కనెక్టివిటీ లాంటివి ఉపకరిస్తాయి. అలాగే, అభివృద్ధి చెందని దేశాలతో దౌత్య పరంగా ముందుకు సాగేందుకు... భారత్ కొంతకాలంగా రుణసాయం నమూనా నుంచి పెట్టుబ డుల ఆధారిత భాగస్వామ్యాల వైపు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అదీ కలిసొస్తోంది. అన్ని అంశాలకూ తాజా భేటీ ఒక్కటే సర్వరోగ నివారణి కాకున్నా, చేపల వేటకై శ్రీలంక జలాల్లోకి ప్రవేశిస్తున్న భారతీయ మత్స్యకారులకు ఆ దేశ నౌకాదళం నుంచి ఎదురవుతున్న ఇక్కట్లు, శ్రీలంకలోని తమిళుల ఆకాంక్షల లాంటివి కూడా తాజా భేటీలో ప్రస్తావనకు రావడం సుగుణం. అలాగే, భారత భద్రత, ప్రాంతీయ సుస్థిరత కీలకమని కూడా లంక గుర్తించిందనుకోవాలి. మొత్తం మీద, దిసనాయకె తాజా పర్యటన చిరకాల భారత – శ్రీలంక మైత్రీబంధానికి ప్రతీకగా నిలిచింది. అనేక సంవత్సరాల ఆర్థిక, రాజకీయ సంక్షోభం తర్వాత ద్వీపదేశం పునర్నిర్మాణ బాటలో సాగుతూ, ద్వైపాక్షిక సంబంధాల మెరుగుదల, ప్రాంతీయ సహకారాన్ని పెంపొందించుకోవడంపై శ్రద్ధ పెట్టడం సంతోషకరమే కాక శ్రేయోదాయకం. భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కొలంబో పర్యటన జరిపి, ఆ దేశ ఆర్థిక పునరుజ్జీవానికి మనం కట్టుబడి ఉన్నట్టు స్పష్టం చేయడం లాంటివి ఉపకరించాయి. ఫలప్రదమైన చర్చలకు బలమైన పునాది వేశాయి. సమీప సముద్రయాన పొరుగు దేశంగా వాణిజ్యం నుంచి ప్రాంతీయ భద్రతా పరిరక్షణ వరకు అనేక అంశాల్లో వ్యూహాత్మకంగా భారత్‌కు శ్రీలంక కీలకం. అదే సమయంలో విదేశాంగ విధానంలో దిసనాయకె ఆచరణాత్మకదృక్పథమూ అందివచ్చింది. మొత్తం మీద ఆయన తాజా పర్యటన, భారత – శ్రీలంకల మధ్యసంబంధాలు కొంత మెరుగవడం ఇరుపక్షాలకూ మేలు చేసేవే. పరస్పర ప్రయోజనాలను అది కాపాడుతుంది. ప్రస్తుత పరిస్థితుల్లో రెండు దేశాలకూ కావాల్సింది అదే!

# అమెరికాలో భారతీయం



అమెరికాలో భారతీయుల జనాభా 50 లక్షలు దాటిపోయింది. అమెరికా జనాభాలో ఇది సుమారు ఒకటిన్నర శాతం. చేసే పని పట్ల క్రమశిక్షణతో కూడిన జీవన విధానం ఈ పెరుగుదలకు కారణమైందని చెప్పవచ్చు. ఈ పరిమాణాత్మకమైన మార్పు గుణాత్మకమైన మార్పుగా పరిణమిస్తుండటం విశేషం. ఉద్యోగ, వ్యాపార రంగాలే కాకుండా అమెరికా ప్రధాన స్రవంతి రాజకీయాల్లోనూ పెరుగుతున్న భారతీయుల ప్రాబల్యమే ఇందుకు నిదర్శనం. ఈ దృష్టితో గమనిస్తే ఇటీవల జరిగిన అమెరికా ఎన్నికలు చరిత్రాత్మకమైనవే కాదు, భారతీయతకు సంబంధిం చి చాలా రకాలుగా ప్రాముఖ్యం కలవిగా చెప్పుకోవచ్చు. ఈ ఏడాది విడుదలైన 'ఇండియన్ జీనియస్: ది మిటియోరిక్ రైజ్ ఆఫ్ ఇండియన్స్ ఇన్ అమెరికా' వంటి పుస్తకాలు ఈ అభ్యున్నతికి అద్దం పడుతున్నాయి. భారతీయ మూలాలున్న కమలా హ్యారిస్ అత్యున్నత పదవికి పోటీ పడటం, హోరాహోరీగా పోరాడి ఓడిపోవడం ఓ చరిత్ర. మరెందరో భారత సంతతి వ్యక్తుల పేర్లు ఎన్నికలకు ముందు, తర్వాత ప్రముఖంగా ముందుకురావడం విశేషం. మారుతున్న అమెరికా రాజకీయ ముఖచిత్రాన్ని ఇది సూచిస్తున్నది. రెండోసారి అధ్యక్షునిగా ఎన్నికైన ట్రంప్ కొత్త ప్రభుత్వం కోసం జరుపుతున్న నియామకాల్లో భారతీయులకు సింహభాగం దక్కుతుండటం విశేషం. రిపబ్లికన్ అభ్యర్థిత్వం కోసం పోటీపడిన వివేక్ రామస్వామి కీలక పదవిలో నియమితులయ్యారు. ప్రభుత్వ నిర్వహణా వ్యయం తగ్గింపు కోసం ఏర్పాటు చేస్తున్న కమిషన్‌లో ఆయన పారిశ్రామిక దిగ్గజం ఎలాన్ మస్క్‌తో పాటు బాధ్యతలు పంచుకోబోతున్నారు. ఆంతరంగిక భద్రతా సంస్థ ఎఫ్‌బీఐ డైరెక్టర్‌గా కాశ్ పటేల్ పేరు ట్రంప్ ప్రకటించారు. జయ్ భట్టాచార్య జాతీయ ఆరోగ్య సంస్థల డైరెక్టర్ పదవి దక్కించుకున్నారు. హర్మీత్ ధిల్లోన్ న్యాయశాఖలోని పౌరహక్కుల విభాగం అధిపతి కాబోతున్నారు. ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన వాన్స్ సతీమణి భారతీయ సంతతికి చెందిన వ్యక్తి అన్నది తెలిసిందే. అవకాశాలు కలిసి వస్తే ఆమె ప్రథమ మహిళ స్థానాన్నీ ఆక్రమించవచ్చు. ఒకరకంగా చెప్పాలంటే ట్రంప్ ప్రభుత్వంపై భారతీయ ముద్ర ప్రస్ఫుటంగా కనిపిస్తున్నది. భారతీయతతో మాత్రమే కాకుండా భారతదేశంతో ట్రంప్‌కు ప్రత్యేక రాజకీయ అనుబంధం ఉన్నది. గత అధ్యక్ష ఎన్నికల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ అసాధారణమైన రీతిలో ట్రంప్‌తో రాజకీయ ర్యాలీ జరిపారు. కానీ, ట్రంప్ ఓటమితో ఆ ప్రయత్నమంతా నిరర్థకమైపోయింది. వ్యక్తిగత స్థాయిలో సాన్నిహిత్యం మాత్రం పెరిగింది.

మొన్న గెలిచిన తర్వాత ట్రంప్ ఆ సంగతి పదే పదే ప్రస్తావించడం గమనార్హం. బుష్ హయాంలో అమెరికా–భారత్ అణు ఒప్పందం కుదరడం వెనుక భారత సంతతి ప్రముఖుల కృషి ఉన్నదని ఇప్పటికీ చెప్పుకొంటారు. ఇప్పుడు అక్కడి భారతీయం పైపైకి ఎగబాకింది. పలుకుబడి మిన్నంటింది. కానీ రెండు దేశాల సంబంధాలు ఒడిదుడుకులను ఎదుర్కొంటున్న సూచనలు కనిపిస్తున్నాయి. దిగుమతి సుంకాలు, డాలరు మారకం, తదితర అంశాల్లో పొరపొచ్చాలు ఏర్పడుతున్నాయి. ఇలాంటి సమస్యల పరిష్కారంలో భారత సంతతి అమెరికన్లు ఏ మాత్రం సహాయకార్ పాత్ర పోషించినా రెండు దేశాల సంబంధాలకు ఎంతో దోహదంచేసినవారవుతారు.